మా కలం.. మీ గళం..
RNI : APTEL/ 2017/74310
# మన గళం
దిన పత్రిక

ఉపాధి పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలి



7

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎడిటర్ : నంద కిషోర్ సంపుటి : 07 సంచిక : 350 గురువారం 08 - 05 - 2025 పేజీలు: 8 వెల: 4

# భారత్ లక్ష్యం ఉగ్రవాదులు మాత్రమే



- ఆపరేషన్ సిందూర్'తో పాకిస్థాన్‌కు గట్టి సమాధానం ఇచ్చామన్న రాజ్‌నాథ్ సింగ్
- రాత్రికి రాత్రే మన సైనికులు ఉగ్రవాద శిబిరాలపై సాహసోపేత దాడులు
- పహల్గామ్ దాడి సూత్రధారులనే లక్ష్యంగా చేసుకుని మట్టుబెట్టామని వెల్లడి



మన గళం, న్యూఢిల్లీ : భారత సైనికులు చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' ద్వారా పాకిస్థాన్‌కు గట్టి గుణపాఠం చెప్పామని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. మన సైనికులు రాత్రికి రాత్రే అద్భుత పరాక్రమం ప్రదర్శించి, ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేసి చరిత్ర సృష్టించారని కొనియాడారు. సరిహద్దు రహదారుల సంస్థ (బీఆర్‌ఓ) చేపట్టిన పలు ప్రాజెక్టులను ఆరు రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాలలో ప్రారంభించిన సందర్భంగా ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ, "మన సైనికులు రాత్రికి రాత్రే అసాధారణ ధైర్యసాహసాలు ప్రదర్శించారు. ఉగ్రవాద శిబిరాలపై అత్యంత సాహసోపేతమైన దాడులు చేసి తమ సత్తా చాటారు. ఈ ఆపరేషన్‌లో సాధారణ పౌరులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా, కేవలం ఉగ్ర శిబిరాలనే లక్ష్యంగా చేసుకున్నారు" అని వివరించారు. పహల్గామ్‌లో అమాయక పౌరుల మరణానికి కారణమైన ఉగ్రవాదులనే మట్టుబెట్టామని ఆయన తెలిపారు. దేశ భద్రతకు విఘాతం కలిగించే చర్యలను ఎట్టిపరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు. ఈ ఆపరేషన్‌కు పూర్తి స్వేచ్ఛనిచ్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. దేశవ్యాప్తంగా మౌలిక సదుపాయాల కల్పనకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా గుర్తుచేశారు. భారత్ లక్ష్యం పాకిస్థాన్ కాదని, కేవలం ఉగ్రవాదులు మాత్రమేనని రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. "ధైర్యసాహసాలు ప్రదర్శించిన మన సైనికులకు నా ధన్యవాదాలు. సరిహద్దు

2



## బట్టబయలైన పాక్ ఉగ్ర నెట్‌వర్క్

మన గళం, న్యూఢిల్లీ : భారత్ లక్ష్యంగా కార్యకలాపాలు సాగిస్తున్న పాకిస్థాన్ ఉగ్రవాద మౌలిక సదుపాయాలను నిర్మూలించేందుకు చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' ద్వారా పాక్ ప్రేరేపిత ఉగ్రసంస్థల గుట్టు రట్టయింది. పాకిస్థాన్ సైన్యం, దాని నిఘా సంస్థ ఇంటర్-సర్వీసెస్ ఇంటెలిజెన్స్ (ఐఎస్ఐ) ప్రత్యక్ష మద్దతుతో నడుస్తున్న అనేక ఉగ్రవాద శిక్షణా కేంద్రాలు, స్థావరాల వివరాలు వెలుగులోకి వచ్చాయి. ఈ కథనం పాకిస్థాన్

2

## నరేంద్ర మోదీ స్టేడియంను పేల్చేస్తాం



మన గళం, న్యూఢిల్లీ : ప్రస్తుతం ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఉత్సాహంగా కొనసాగుతున్న వేళ, అహ్మదాబాద్‌లోని ప్రఖ్యాత నరేంద్ర మోదీ క్రికెట్ స్టేడియానికి బాంబు బెదిరింపు రావడం తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనతో భద్రతా వర్గాలు ఒక్కసారిగా అప్రమత్తమయ్యాయి. రాబోయే రోజుల్లో ఇక్కడ కీలక ఐపీఎల్ మ్యాచ్‌లు జరగనున్న నేపథ్యంలో ఈ

2

## రిమాండ్ పొడిగింపు



మన గళం, అమరావతి : మాజీ శాసనసభ్యుడు వల్లభనేని వంశీకి మరోసారి నిరాశ ఎదురయింది. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో ఆయన రిమాండ్ ను విజయవాడలోని సీఐడీ కోర్టు పొడిగించింది. ఈ కేసులో వంశీ రిమాండ్ గడువు ఈరోజుతో ముగిసింది. ఈ నేపథ్యంలో,

2

## కేటగిరీ-2లో హైదరాబాద్, వైజాగ్



మన గళం, అమరావతి : భారత్- పాక్ వార్ ప్రకంపనల నేపథ్యంలో ఢిల్లీ వేదికగా కేంద్ర హోంశాఖ హైలెవల్ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా.. దాడులు జరిగే అవకాశం ఉన్న ప్రాంతాలను 3 కేటగిరీలుగా విభజించారు. మెట్రో, డిఫెన్స్, పోర్ట్స్, ఎనర్జీ హబ్స్ వారీగా డివిజన్ చేశారు. ఈ

2

## 54 ఏళ్ల తర్వాత దేశవ్యాప్తంగా మాక్‌డ్రిల్స్



మన గళం, అమరావతి : దేశవ్యాప్తంగా మాక్‌డ్రిల్స్ జరిగాయి. ఆపరేషన్ అభ్యాస్ పేరుతో దేశంలో మొత్తం 244 చోట్ల సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్స్ నిర్వహించారు. 54 ఏళ్ల తర్వాత భారత్ తొలిసారి యుద్ధ సన్నద్ధతపై మాక్ డ్రిల్స్ చేపట్టింది. హైదరాబాద్‌లో 4 చోట్ల సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్స్ నిర్వహించారు. సికింద్రాబాద్, గోల్కొండ, కంచన్‌బాగ్, మౌలాలిలో మాక్ డ్రిల్స్ కొనసాగాయి. అత్యవసర పరిస్థితుల్లో ఎలా వ్యవహరించాలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు అధికారులు.. పోలీసులు, ఫైర్, ఎస్డీఆర్‌ఎఫ్, వైద్య, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు. ఇక విశాఖలో రెండు చోట్ల సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్ జరిగింది. నేవీ, కోస్ట్ గార్డ్, ఆర్మీ అధికారులు ఇందులో పాల్గొన్నారు. ఎయిర్ రెయిడ్ సైరన్ వినిపించగానే బహిరంగ ప్రాంతాల్లో ఉన్న ప్రజలు సురక్షిత ప్రాంతాలకు

2



## మోదీకి మద్దతుగా నిలవాలి

మన గళం, అమరావతి : జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడికి భారత్.. పాకిస్తాన్ పై ప్రతీకారం తీర్చుకుంది. భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్‌లో 30మందికి పైగా కీలక ఉగ్రవాదులు హతమయ్యారు. మొత్తం 100 మంది మరణించినట్లు చెబుతున్నారు. పాకిస్తాన్‌లో 4.. పీవోకేలో 5.. మొత్తం తొమ్మిది ఉగ్రవాద స్థావరాలను

2

## ఉగ్రవాదులను అంతం చేయాల్సిందే



2

మన గళం, అమరావతి : దేశ సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు, ఉగ్రవాదుల దాడుల నుంచి పౌరులను రక్షించేందుకు చేపట్టే చర్యల్లో భాగంగా 'ఆపరేషన్ సిందూర్' వంటివి అనివార్యమని వైఎస్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి



# భారత్ లక్ష్యం ఉగ్రవాదులు మాత్రమే

మొదటిపేజీ తరువాయి




రాష్ట్రాల విషయంలో పూర్తి అప్రమత్తతతో వ్యవహరిస్తున్నాం” అని ఆయన పేర్కొన్నారు. పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో భారత్-పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు పెరిగిన తరుణంలో, భారత సైన్యం ప్రతీకార చర్యలు చేపట్టింది.

సీమాంతర ఉగ్రదాడులకు కుట్రపన్నినట్లు భావిస్తున్న మొత్తం తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై సైన్యం పూర్తి కచ్చితత్వంతో దాడులు నిర్వహించినట్లు భారత ప్రభుత్వం వెల్లడించింది. ఈ దాడుల్లో పాకిస్థాన్ సైనిక సదుపాయాలపై ఎలాంటి దాడి జరగలేదని, తద్వారా ఉద్రిక్తతలు మరింత పెరగకుండా జాగ్రత్తలు తీసుకున్నామని ప్రభుత్వం స్పష్టం చేసింది.

# బట్టబయలైన పాక్ ఉగ్ర నెట్‌వర్క్

మొదటిపేజీ తరువాయి భూభాగం, పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీఓజేకే)లో విస్తరించిన ఈ ఉగ్రవాద నెట్‌వర్క్ స్వరూపాన్ని వివరిస్తుంది.

పాకిస్థాన్ సైన్యం, ఐఎస్ఐలు లష్కరే తోయిబా (ఎల్ఈటీ), జైషే మహ్మద్ (జేఈఎం), హిజ్బుల్ ముజాహిదీన్ (హెచ్ఎం) వంటి పలు భారత వ్యతిరేక ఉగ్రవాద సంస్థలకు రహస్యంగా మద్దతు ఇస్తున్నాయని విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ఈ సంస్థలకు ఆర్థిక, రవాణా, సైద్ధాంతిక, సైనిక సహకారాన్ని పాక్ సైన్యం క్రమపద్ధతిలో అందిస్తోంది, ఇందులో భాగంగా ప్రత్యక్ష పోరాట శిక్షణ కూడా ఇస్తున్నట్లు సమాచారం. ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్ (ఎఫ్ఏటీఎఫ్) ఆంక్షల నేపథ్యంలో, పాకిస్థాన్ సైన్యం జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాద స్వరూపాన్ని మార్చే ప్రయత్నం చేసింది. ఎల్ఈటీ, జేఈఎం వంటి నిషేధిత ఉగ్రవాద సంస్థలకు ‘ది రెసిస్టెన్స్ ఫ్రంట్’ (టీఆర్ఎఫ్), ‘పీపుల్స్ యాంటీ-ఫాసిస్ట్ ఫ్రంట్’ (పీఏఎఫ్ఎఫ్), ‘కశ్మీర్ టైగర్’ వంటి కొత్త పేర్లను పెట్టింది. ప్రపంచ ఉగ్రవాద నిఘా సంస్థల ఆగ్రహాన్ని తప్పించుకోవడానికి, ఉగ్రవాదాన్ని స్థానికంగా జరుగుతున్న ప్రతిఘటనగా చిత్రీకరించడానికి ఈ చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది. పాకిస్థానీ సైనిక అధికారులు తరచూ ఈ ఉగ్రవాద సంస్థల శిక్షణా శిబిరాలను సందర్శిస్తూ, శిక్షణా కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారు. ఎల్ఈటీ, జేఈఎం వంటి ఉగ్రవాద బృందాలకు పాకిస్థాన్, పీఓజేకేలలో తమ కార్యకలాపాలను నిర్వహించడానికి ప్రభుత్వ సౌకర్యాలలో రహస్యంగా మౌలిక సదుపాయాలు కల్పించారు. అనేక శిక్షణా శిబిరాలు (మర్కజ్‌లు), నిర్లిప్త దళాలు ( డిటాచ్ మెంట్స్), లాంచ్ ప్యాడ్స్... ప్రస్తుతం సైనిక సౌకర్యాలు, కంటోన్మెంట్‌లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సమీపంలో నడుస్తున్నాయి. ఉదాహరణకు, సర్జల్ - తెహ్రా కలాన్ (జేఈఎం), మెహమూనా జోయా - సియాల్‌కోట్ (హెచ్ఎం) వంటి డిటాచ్ మెంట్స్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ప్రాంగణంలో పనిచేస్తూ, ఉగ్రవాద కార్యకలాపాలకు అవసరమైన ముసుగును అందిస్తున్నాయి.

ఉగ్రవాద బృందాలకు సాంకేతిక నిఘాను తప్పించుకోవడానికి లాంగ్ రేంజ్ /అల్ట్రా సెట్‌లు, డిజిటల్ మొబైల్ రేడియో వంటి సైనిక శ్రేణి కమ్యూనికేషన్ పరికరాలను అందించారు. పాకిస్థాన్ సైన్యం, సరిహద్దు వెంబడి, నియంత్రణ రేఖ (ఎల్ఓసీ) వెంబడి పాక్-టీఎస్పీ సిగ్నల్‌ను బలోపేతం చేస్తూ, చొరబడిన ఉగ్రవాదులకు సహాయం చేస్తోంది. సర్జల్ - తెహ్రా కలాన్‌లోని నిర్లిప్త దళం, చొరబడిన ఉగ్రవాదులతో ప్రణాళిక, సమన్వయం కోసం హై-ఫ్రీక్వెన్సీ కమ్యూనికేషన్ సెటప్‌ను కలిగి ఉంది.

డిటాచ్ మెంట్స్, లాంచ్ ప్యాడ్స్ ఆయుధ శిక్షణ కార్యకలాపాలు, మతపరమైన బోధనలకు విస్తృతంగా ఉపయోగించబడుతుండగా, నిధులు సమకూర్చడం, ప్రచారం, విస్తరణ వంటి ఇతర సహాయక కార్యకలాపాలు మురిడ్కేలోని మర్కజ్ తైబా (ఎల్ఈటీ), బహావల్పూర్‌లోని మర్కజ్



సుభాన్ అల్లా (జేఈఎం) వంటి దేశంలోని సురక్షిత ప్రాంతాల్లో ఉన్న పెద్ద సౌకర్యాలలో పాకిస్థానీ యంత్రాంగం మద్దతుతో జరుగుతున్నాయి. ఈ మర్కజ్‌లు ఉగ్రవాద సంస్థల ప్రధాన కమాండర్లకు నివాసాలుగా మాత్రమే కాకుండా, తీవ్రవాద బోధనలకు, నిఘా, ఆయుధాల వినియోగం వంటి వివిధ శిక్షణా కోర్సులకు కేంద్రాలుగా కూడా పనిచేస్తున్నాయి. అదేవిధంగా, మర్కజ్ అబ్బాస్ కోట్లీ (జేఈఎం), మర్కజ్ అహ్లే హదీస్, బర్నాలా (ఎల్ఈటీ) వంటి శిబిరాలు మతపరమైన బోధనలకు, కొత్తవారిని చేర్చుకోవడానికి, చొరబాట్లతో సహా ఉగ్రవాద కార్యకలాపాలను ప్లాన్ చేయడానికి స్థావరాలుగా విస్తృతంగా ఉపయోగించబడుతున్నాయి. ఉగ్రవాద సంస్థలకు రవాణా, ఆర్థిక సహాయం మరియు కార్యాచరణ స్థావరాలను అందించడంతో పాటు, పాకిస్థాన్ సైన్యం ఉగ్రవాదుల శిక్షణను వ్యూహాత్మకంగా సులభతరం చేస్తోంది.

# స్టేడియంను పేల్చేస్తాం

మొదటిపేజీ తరువాయి పరిణామం ప్రాధాన్యతను సంతరించుకుంది. గుజరాత్ క్రికెట్ అసోసియేషన్ అధికారిక ఈమెయిల్ చిరునామాకు గుర్తు తెలియని వ్యక్తుల నుంచి ఓ బెదిరింపు సందేశం అందినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ‘మేము మీ స్టేడియంను పేల్చివేస్తాం’ అనే హెచ్చరికతో కూడిన ఈ మెయిల్‌ను ‘పాకిస్థాన్’ పేరుతో పంపినట్లు సమాచారం. ఈ బెదిరింపును అధికారులు తీవ్రంగా పరిగణిస్తున్నారు. ముఖ్యంగా, ‘ఆపరేషన్ సిందూర్’ పరిణామాల తర్వాత ఈ తరహా హెచ్చరిక రావడంతో భద్రతా ఏజెన్సీలు మరింత అప్రమత్తంగా వ్యవహరిస్తున్నాయి. గుజరాత్ పోలీసులు, సైబర్ క్రైమ్ నిపుణుల బృందం ఈమెయిల్ మూలాలపై దర్యాప్తు ప్రారంభించాయి. బెదిరింపు మెయిల్ ఎక్కడి నుంచి పంపారనే విషయాన్ని సాంకేతిక పరిజ్ఞానంతో ట్రేస్ చేసేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం నరేంద్ర మోదీ స్టేడియం పరిసర ప్రాంతాలతో పాటు, స్టేడియం లోపల కూడా భద్రతా ఏర్పాట్లను గణనీయంగా పెంచారు.

# కేటగిరీ-2లో హైదరాబాద్, వైజాగ్

మొదటిపేజీ తరువాయి లెక్కన.. కేటగిరి-1లో దేశ రాజధాని ఢిల్లీ, మహారాష్ట్రలోని తారాపూర్ న్యూక్లియర్ ప్లాంట్‌ను చేర్చారు. ఢిల్లీలో దాదాపు అన్ని విభాగాల ప్రధాన కార్యాలయాలు ఉండడంతో అదే పాకిస్తాన్‌కు మెయిన్ టార్గెట్‌గా భావించే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఢిల్లీ, ముంబై, చెన్నై, సూరత్, వడోదరతో పాటు.. అణు విద్యుత్ కేంద్రాలు ఉన్న పలు నగరాలు కేటగిరి-1లో ఉన్నాయి. తెలుగు రాష్ట్రాలకు చెందిన హైదరాబాద్, వైజాగ్‌లు కేటగిరి-2లో ఉండడం ఆందోళన కలిగిస్తోంది. ఒకవేళ యుద్ధమే ప్రారంభమైతే.. పాకిస్తాన్ ప్రధానంగా టార్గెట్ చేసే ప్రాంతాల్లో హైదరాబాద్, విశాఖ ఉండడంతో ఆయా ప్రాంతాల్లో అధికార యంత్రాంగం అలెర్ట్ అవుతోంది. హైదరాబాద్‌లో రక్షణ పరిశోధన రంగాలకు చెందిన , హిందుస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్, భారత్ డైనమిక్స్ లిమిటెడ్, డిఫెన్స్ మెటలర్జికల్ రీసెర్చ్ లాబొరేటరీ, అడ్వాన్స్‌డ్ హైపర్‌సోనిక్ విండ్ టన్నెల్, ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, ఎయిర్ ఫోర్స్ అకాడమీ.. లాంటి అనేక రక్షణ రంగానికి చెందిన సంస్థలు ఉన్నాయి. ఇవి అగ్ని, పృథ్వీ, ఆకాశ్, బ్రహ్మోస్ వంటి క్షిపణుల అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఈ క్రమంలోనే.. కేటగిరీ-2 హిట్‌లిస్ట్‌లో హైదరాబాద్ ఒకటిగా చేరింది. మరోవైపు.. యుద్ధం వస్తే కేటగిరీ-2 హిట్‌లిస్టులో విశాఖపట్నం కూడా ఉండడం హాట్‌టాపిక్‌గా మారుతోంది. విశాఖలోనూ భారత రక్షణ రంగానికి చెందిన సంస్థలు ఉండడంతో కీలకంగా స్థానాన్ని సంపాదించింది. ప్రధానంగా.. విశాఖ తూర్పు నౌకా కమాండ్‌కు ప్రధాన కేంద్రంగా ఉంది. ఇది ఇండియన్ నేవీలో అతి ముఖ్యమైన కమాండ్‌లలో ఒకటిగా ఉంది. దీని ద్వారా తూర్పు తీరం, బంగాళాఖాతంలో సముద్ర రక్షణ కార్యకలాపాలు నిర్వహించబడతాయి. హిందుస్తాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్, నావల్ సైన్స్ అండ్ టెక్నాలజీ లాబొరేటరీ, నావల్ డాక్‌యార్డ్, మేనేజ్‌మెంట్ అండ్ ఆర్మమెంట్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ లాంటి కీలక సంస్థలు ఉన్నాయి. వీటితోపాటు విశాఖలో యుద్ధ విమానాలు, నౌకలు, హెలికాప్టర్ల కోసం పరికరాల తయారీ పరిశ్రమను స్థాపించేందుకు ప్రణాళికలు రూపొందిస్తోంది. దీనిలోనే.. సైబర్ టెక్నాలజీ అభివృద్ధి చేసేందుకు కసరత్తు చేస్తోంది.

# రిమాండ్ పొడిగింపు

మొదటిపేజీ తరువాయి

పోలీసులు ఆయనను జిల్లా జైలు నుంచి తీసుకువచ్చి విజయవాడలోని సీఐడీ కోర్టు ముందు హాజరుపరిచారు. విచారణ అనంతరం, వంశీకి మే 21వ తేదీ వరకు రిమాండ్ పొడిగిస్తూ న్యాయమూర్తి ఉత్తర్వులు జారీ చేశారు. దీనితో పోలీసులు ఆయనను తిరిగి జిల్లా జైలుకు తరలించారు. సత్యవర్ధన్ కిడ్నాప్ కేసుకు సంబంధించి నిన్న కూడా వంశీకి నిరాశే ఎదురైంది. ఈ కేసులో రిమాండ్ గడువు ముగియడంతో ఆయనను విజయవాడ ఎస్సీ, ఎస్టీ కోర్టులో ప్రవేశపెట్టగా, న్యాయస్థానం మే 13 వరకు రిమాండ్‌ను పొడిగించింది. ఈ కేసులో వంశీతో పాటు వెలినేని శివరామకృష్ణ ప్రసాద్, గంటా వీర్రాజు, నిమ్మ చలపతి, వేల్పూరు వంశీబాబులను కూడా అరెస్టు చేసి రిమాండ్‌కు పంపిన సంగతి విదితమే. నిన్న వీరందరి రిమాండ్ ముగియడంతో కోర్టులో హాజరుపర్చగా, వారందరికీ కూడా రిమాండ్ పొడిగిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ కేసుకు సంబంధించి పరారీలో ఉన్న మరికొంతమంది నిందితుల కోసం పోలీసులు గాలిస్తున్నారు.

# 54 ఏళ్ల తర్వాత దేశవ్యాప్తంగా మాక్‌డ్రిల్స్

మొదటిపేజీ తరువాయి వెళ్లడం.. ఇళ్లలో ఎలక్ట్రికల్ పరికరాలు, లైట్లు, స్టవ్‌లు ఆపేసి, చెవులు గట్టిగా మూసుకుని సురక్షిత స్థానాల్లో తల దాచుకోవడంలాంటి వాటిపై అవగాహన కల్పించారు అధికారులు. ఈ సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్స్‌లో సైరన్ అత్యంత కీలకమైంది. దీనిద్వారా గగనతల దాడుల హెచ్చరిక వ్యవస్థల సామర్థ్యాన్ని అంచనా వేస్తారు. వాయుసేనతో హాట్‌లైన్, రేడియో కమ్యూనికేషన్‌ను వినియోగంలోకి తెచ్చేందుకు, కంట్రోల్ రూమ్‌లు, షాడో కంట్రోల్ రూమ్‌ల పనితీరును పరీక్షించేందుకు ఉపయోగిస్తారు. 1971లో భారత్-పాక్.. అంతకుముందు 1962లో భారత్ -చైనా మధ్య యుద్ధ సమయంలో మాక్‌డ్రిల్ నిర్వహించారు. మళ్లీ 54ఏళ్ల తర్వాత దేశవ్యాప్తంగా మాక్‌డ్రిల్స్ జరుగుతున్నాయి. మాక్‌డ్రిల్‌తో ప్రజలెవరూ ఆందోళన చెందొద్దని సూచించారు పోలీసులు. స్కైలాబ్ సమయంలో లేనిపోని అపోహలతో ప్రజలు భయపడ్డారని గుర్తు చేస్తున్నారు. కేవలం అవగాహన కోసమే మాక్ డ్రిల్స్



జరుగుతున్నాయన్న విషయం గుర్తుంచుకోవాలన్నారు.

# ఉగ్రవాదులను అంతం చేయాల్సిందే

మొదటిపేజీ తరువాయి అన్నారు.

తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ పార్లమెంటరీ నియోజకవర్గాల పరిశీలకులు, రీజినల్ కోఆర్డినేటర్లతో సమావేశమయ్యారు. ఈ భేటీకి ముందు కొందరు ముఖ్య నేతలతో ఆయన ‘ఆపరేషన్ సిందూర్’ గురించి ప్రత్యేకంగా చర్చించారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ... ఉగ్రవాద స్థావరాలు, వారి శిక్షణ శిబిరాలపై దాడులు చేయడం అనేది దేశ రక్షణలో కీలకమైన భాగమని అభిప్రాయపడ్డారు. “దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకోవడం, ఉగ్రవాదుల దాడుల నుంచి తన పౌరులను రక్షించుకోడం అన్నది దేశానికి అత్యంత ముఖ్యమైన కర్తవ్యం” అని ఆయన స్పష్టం చేశారు. కశ్మీర్‌లోని పహల్గామ్ లో అమాయకులైన పర్యాటకులపై జరిగిన ఉగ్రవాదుల దాడిని జగన్ తీవ్రంగా ఖండించారు. ఇది మానవత్వంపై జరిగిన దాడిగా ఆయన అభివర్ణించారు. ఇటువంటి క్రూరమైన ఉగ్ర చర్యలను భారత రక్షణ దళాలు సమర్థవంతంగా తిప్పికొట్టాయని ప్రశంసించారు. “అలాంటి ఉగ్ర చర్యలపై భారత రక్షణ దళాలు గట్టిగా స్పందించాయి. ఆపరేషన్ సిందూర్ అనివార్యమైన చర్య. భారత రక్షణ బలగాలకు యావత్‌దేశం అండగా నిలుస్తుంది” అని జగన్ తెలిపారు. దేశ పౌరుల భద్రత లక్ష్యంగా రక్షణ బలగాలు తీసుకుంటున్న ప్రతి చర్యకు దేశం మొత్తం మద్దతుగా ఉంటుందని ఆయన అన్నారు.

# మోదీకి మద్దతుగా నిలవాలి

మొదటిపేజీ తరువాయి ఇండియన్ ఆర్మీ నేలమట్టం చేసింది. 8 కిలోమీటర్ల నుంచి 100 కిలోమీటర్ల రేంజ్‌లో మిస్సైళ్ల వర్షం కురిపించింది. కాగా.. ఆపరేషన్ సింధూర్ పై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.. రివెంజ్ అదిరింది అంటూ .. ఆనందిస్తున్నారు. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మీడియాతో మాట్లాడారు. పహల్గామ్ ఉగ్రదాడికి భారత్ ప్రతీకారం తీర్చుకుందని.. మూడు ఉగ్రవాద సంస్థలపై భారత్ దాడి చేసిందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ఇది ప్రతి భారతీయుడు హర్షించదగ్గ విషయమంటూ పవన్‌కల్యాణ్ వివరించారు. ప్రధాని మోదీ నేతృత్వంలో ధీటుగా బదులిచ్చామని భారత్‌పై ఎవరు దాడి చేసినా సహించేదిలేదంటూ పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ఇలాంటి సమయంలో అంతా దేశానికి అండగా ఉండాలి.. ప్రతి ఒక్కరూ మోదీకి మద్దతుగా నిలవాలంటూ కోరారు. ఈ సందర్భంగా సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లకు కూడా పవన్ కల్యాణ్ వార్నింగ్ ఇచ్చారు. దేశానికి వ్యతిరేకంగా ఎవరూ పోస్టులు పెట్టొద్దు.. దేశ భద్రత విషయంలో.. ఇన్‌ఫ్లుయెన్సర్లు జాగ్రత్తగా మాట్లాడాలంటూ కోరారు. లేకపోతే చర్యలు తప్పవంటూ పేర్కొన్నారు. కాంగ్రెస్ నేతలు తరచూ మాటలు మారుస్తున్నారని.. కొందరు పాక్‌కు అనుకూలంగా మాట్లాడారని.. వారిని ఉద్దేశించే గతంలో మాట్లాడనంటూ పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. తీవ్రవాదాన్ని పూర్తిగా అణచివేయాల్సిందేనన్నారు. ఏపీలో ఇద్దరు మరణించారు.. హిందువులా కాదా అని అడిగి మరి చంపారని పవన్ కల్యాణ్ అన్నారు.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

## అల్లూరి సీతారామరాజుకు ఘన నివాళి



మన గళం,కర్నూలు క్రైం : స్వాతంత్ర్య సమరయోధుడు, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో అల్లూరి సీతారామ రాజు చిత్రపటానికి కర్నూలు ఎ ఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణ మోహన్ పూల మాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. భారత దేశ స్వాతంత్ర్య పోరాటంలో అల్లూరి సీతారామరాజు పాత్ర కీలకమైందని, పరిమిత వనరులతో బ్రిటిష్ వారిని గడగడలాడించిన పోరాటయోధుడని ఏఆర్ అడిషనల్ ఎస్పీ కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ లు జావేద్, నారాయణ, ఆర్ ఎస్సై లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలి

**–ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్**



మన గళం,కర్నూలు రూరల్ : ఉపాధిహామీ పథకం కింద పనిచేసే కూలీలకు పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె వి నారాయణ డిమాండ్ చేశారు. కర్నూలు మండలం లోని పంచలింగాల,తాంద్రపాడు గ్రామాల్లో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలను కలిసి వారి సమస్యలు తెలుసుకున్నారు, ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, జిల్లా వ్యాపితంగా ఉపాధి హామీ కూలీల వేతనాలు అందరికీ రాలేదని, పనిచేసిన వారంలోగా వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు, అలాగే పని ప్రదేశంలో టెంట్లు, మెడికల్ కిట్లు, సరఫరా చేయాలని, అలాగే పనిచేసిన కూలీలకు ఎంత వేతనం వచ్చిందో తెలియాల్సిన అవసరం ఉందని అందుకు వారంలోగా వేతనాలు ఇవ్వాలని, పేస్లిప్ లు ఇవ్వాలని డిమాండ్ చేశారు, పై సమస్యలు పరిష్కారం కోసం జిల్లా వ్యాపితంగా ఉద్యమం చేపడతామన్నారు, వేసవిలో తీవ్రమైన ఎండలు వున్నందున ఓఆర్ఎస్ లు, మజ్జిగ సరఫరా చేయాలన్నారు. పర్యటనలో ఈ తాంద్రపాడు సర్పంచ్ ఎస్ బాలపీరా, పంచలింగాల మాజీ సర్పంచ్ బి. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## సంస్థ పై ఉన్న ఆంక్షలు ఎత్తివేయాలి.....




కర్నూలు, అదోని : ఆదోని కలెక్టర్ కార్యాలయం సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ఆర్ డి టి సంస్థ లను ఎత్తు వేయాలని మానవ హక్కుల రాష్ట్ర ఉపాధ్యక్షులు జి శ్రీనివాసులు డిమాండ్ చేశారు... కార్యక్రమాన్ని ఉద్దేశించి పెద్ద హరివనం యువకులు ధర్నా అనంతరం మాట్లాడుతూ నాయకులు మానవ హక్కుల రాష్ట్ర ఉపాధ్యక్షులు యు .జి. శ్రీనివాసులు ఐఎఫ్టియు నాయకులు వెంకప్ప, పెద్ద హరివనం మాజీ సర్పంచ్ ఆదినారాయణరెడ్డి, కెవిపిఎస్ మండల కార్యదర్శి తిక్కప్ప, విద్యార్థి సంఘం నాయకులు మల్లికార్జున ధర్నాలో పాల్గొని ఆర్డిటి స్వచ్ఛంద సంస్థ గ్రామీణ ప్రాంతంలో అణగారిన పేద ప్రజల కోసం విద్యా, వైద్య, ఆరోగ్య ఉన్నత చదువుల కోసం స్కాలర్షిప్, బట్టలు, పుస్తకాలు, గృహాలు ఉచితంగా పంపిణీ చేసి, మానవ మానవత్వం చాటుకున్న “ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్” ఈ స్వచ్ఛంద సంస్థ వల్ల ఎంతో మంది పేదలకు ఉపయోగపడుతుందని దయచేసి కేంద్ర ప్రభుత్వానికి మరియు రాష్ట్ర ప్రభుత్వానికి ఎఫ్ సి ఆర్ ఏ చట్ట ఆంక్షలు వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృత చేస్తామని హెచ్చరించారు. ఆర్టిటి సంస్థను కాపాడి రక్షించాలని నినాదాలు చేశారు. ఈ ధర్నా ఆదోని అంబేద్కర్ విగ్రహం నుంచి ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద హరివాణం ఆర్డిటి, సి డి సి నెంబర్లు ఈరన్న, మాల పరమేష్, నారాయణ, బంగారి, మహేష్, ఉలిగెప్ప, మరెప్ప, వసంత్, హంప్పయ్య, వీరేశ్, రమేష్, మౌనీష్ పాల్గొన్నారు.

## కార్మిక హక్కులను కాలరాస్తున్న నరేంద్ర మోడీ విధానాలను తిప్పి కొట్టండి

**– 20 న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి**

**– కార్మికులకు సిఐటియు నాయకులు పిలుపు**



మన గళం,కర్నూలు సిటి : పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానం కార్మిక హక్కులను నరేంద్ర మోడీ ప్రభుత్వం కాలరాస్తూ కొత్త నాలుగు లేబర్ కోడ్లను తీసుకు రావాలని చూస్తున్నా. నరేంద్ర మోడీ విధానాలను కార్మిక వర్గం ఐక్యంగా తిప్పికొట్టాలని ఈనెల 20న జరిగే సార్వత్రిక సమ్మె ఈ ప్రభుత్వాలకు కనువిప్పు కావాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎండి అంజిబాబు జిల్లా నాయకులు ఏం గోపాల్ నగర కార్యదర్శి సిహెచ్ సాయి బాబా కార్మికులకు పిలుపునిచ్చారు.

139 మే డే సందర్భంగా కర్నూల్ కార్పొరేషన్ పరిధిలోని 33 వ వార్డు కల్లూరు లో మేడే వారోత్సవ లసందర్భంగా న్యూ సిటీ సీఐటీయూ కమిటీ ఆద్యరంలో సభ సిఐటియు నాయకులు ఎం వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సభకు ముఖ్య అతిధులుగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎండీ అంజిబాబు జిల్లా నాయకులు ఏం గోపాల్ నగర కార్యదర్శి సిహెచ్ సాయి బాబా. హాజరై సభ ను ఉద్దేశించి వారు మాట్లాడుతూ కేంద్రం లోని నరేంద్రమోడీ ప్రభుత్వం కార్మిక ప్రజా వ్యతిరేక ప్రభుత్వం అని పో రాఢీ సాధిచుకున్న కార్మిక చట్టాల మార్పు లను మేడేవారోత్సవాలను పురస్కరించుకొని ప్రజలను చైతన్యం చేయడం కోసం సభలు నిర్వహించి కళారూపాలు ప్రదర్శించి ప్రజలను, కార్మికుల ను సీఐటీయూ చైతన్యం చేస్తున్నామన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ప్రజల పైన భారాలు వేయడమే పనిగా పెట్టుకున్న యని.పని చేద్దామన్న పనులు లేక పనుల కొరకు వేచి ఉన్న పనులు దొరకడం లేదు పనులు కల్పించడంలో ప్రభుత్వము ఘోరంగా విఫలం చెందిందని వరన్నారు. గత పది సంవత్సరాలుగా కనీస వేతనాల చట్టాన్ని అమలు చేయకుండా ప్రభుత్వాల నిర్లక్ష్యం చేస్తున్నాయని వారన్నారు కొత్తగా వచ్చిన కూటమి ప్రభుత్వం కరెంటు చార్జీలు ట్రూ ఆఫ్ చార్జీలు పెంచి ప్రజల పైన వేలకోట్ల రూపాయలు భారాలు వేస్తూ కరెంటు చార్జీలు విపరీతంగా పెంచడం కోసం స్మార్ట్ మీటర్లను పెట్టాలని ప్రయత్నం జరుగుతున్నది దీనిని ప్రజలు వ్యతిరేకించాలని వారు పిలుపు నీచ్చారు స్మార్ట్ మీటర్లు పెడితే ఎప్పుడు కరెంటు పోతుందో కూడా తెలియనటువంటి పరిస్థితి ఉంటది. ప్రీపెయిడ్ లాగా రీఛార్జ్ చేసుకోవాల్సిన పరిస్థితి ఉంటుంది. కనుక ఈ స్మార్ట్ మీటర్ పెట్టేవిధానాన్ని మానుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ఉన్నటువంటి హక్కులను హరించడం కోసం నాలుగులేబర్ కోడ్లను తీసుకువచ్చి కార్మికుల హక్కులు హరిస్తూ యజమానులకు అనుకూలంగా చట్టాలను చేస్తున్నది. దీనికి వ్యతిరేకంగా అన్ని రంగాల కార్మిక వర్గం ఐక్యంగా పోరాటానికి సిద్ధం కావాలని మే నెల 20 తారీకున దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెను కార్మిక వర్గం పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపు నిచ్చారు. అనంతరం సిపిఎం పార్టీ నగర కార్యదర్శి టీ. రాముడు మాట్లాడుతూ కూటమి ప్రభుతం వచ్చాక ప్రభుత్య వ్యతురేకులను ఎలా అనగతొ క్కలని చూస్తున్న దీ తప్ప ప్రజల బాగోగులు ప్రభు త్వానికి పట్టడం లేదని ప్రజలు మంచి నీరు లేక అవస్థలు పడుతున్న పాలకులకు పట్టడం లేదన్నారు. నగరంలో ప్రజలకు కనీస సౌకర్యలు కారువయ్యాయన్నారు. ప్రజాస మస్యలపై పోరాటాలు నిర్వహిస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర నాయకులు కె ప్రభాకర్ కె సుధాకరప్ప జి ఏసు ఎస్ఎండి మహమ్మద్ రఫీ వై నాగేష్ కల్లూరు సిపిఎం నాయకులు జై శ్రీనివాసులు ఏ గోవిందు కె వెంకటరాముడు సూర్యనారాయణ రామచంద్రుడు యం సి ఆనంద్ సెంటర్ హమాలీలు ఐ రాజు లక్ష్మన్న మార్కెట్ హమాలీలు ప్రజలు పాల్గొన్నారు ప్రజానాట్య మండలి కళాకారులు తమ ఆటపాటలతో ప్రజలను ఆకట్టుకున్నారు కళాకారులు రాజు బతుకన్న నోమేశ్వరి సుంకన్న బాలు లోకేష్ మునీంద్ర సుబ్బరాయుడు సరిత లక్ష్మి మల్లికా అక్షయ మొదలగు వారు పాల్గొన్నారు.

## డీఎస్సీ అభ్యర్థుల సమస్యలు పరిష్కరించకుంటే మే 8 చలో విజయవాడ

మన గళం,కర్నూలు బిర్లా గేట్ : డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కర్నూల్ నగరంలోని స్థానిక బిర్లా కాంపౌండ్ లో రోడ్డుపైన బహిరంగంగా అధ్యయనం చేస్తూ డీఎస్సీ అభ్యర్థుల సమస్యలు పరిష్కరించాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రాఘవేంద్ర అధ్యక్షతన నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నగేష్ ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సాయి ఉదయ్ మాట్లాడుతూ అనేక ఉద్యమాలు పోరాట ఫలితంగా సాధించుకున్నటువంటి డీఎస్సీ అభ్యర్థులందరూ న్యాయబద్ధంగా ఉపయోగించుకోవాలంటే రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలంటూ కొన్ని డిమాండ్లు వ్యక్తం చేశారు.

ఆ డిమాండ్లివే :

1.ఒక జిల్లాకు ఓకే పేపర్

2.డిఎస్సీ అభ్యర్థుల ప్రిపరేషన్ కు 90 రోజులు గడువు ఇవ్వాలి,

3.వయోపరిమితి 47సం లకు పెంచాలి

4.ఇంటర్, డిగ్రీ మార్కులు 40% తగ్గించాలి

5.ఓపెన్ విద్య చదివిన వారికి అవకాశం ఇవ్వాలి,

6.డిగ్రీలో బిఎస్సీలో కంప్యూటర్ సైన్స్ చదివిన వారికిఎస్ ఏలో పిఎస్ అవకాశం ఇవ్వాలి

7.పీఈటీ పోస్టులు పెంచాలి.

8.టెక్నికల్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

9. ఎస్సీ ఎస్టీలకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత డీఎస్సీ కోచింగ్ పూర్తయ్యే వరకు పరీక్షను పోస్టు ఫోన్ చేయాలి

లేనిపక్షంలో 2018లో ఆన్లైన్ డీఎస్సీ వల్ల ఆఫ్లైన్లో టెట్లో జిల్లా టాపర్ గా ఉన్న వాళ్ళు సైతం ఉద్యోగాలు కోల్పోయి కేవలం రెండు పేపర్లు రాసిన వారికి మాత్రమే ఉద్యోగాలన్నీ వచ్చాయని దీనివల్ల తీవ్రమైన నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తే డీఎస్సీ రాసే ప్రతి అభ్యర్థికి నష్టం జరుగుతుందని తెలిపారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం మే 8వ తేదీ జరిగే మంత్రివర్గ సమావేశంలో డీఎస్సీ అభ్యర్థుల ఆ వెదటను బాధను తీవ్రమైన సమస్యలను చర్చించి న్యాయబద్ధమైన నిర్ణయం తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో చలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో




డివైఎఫ్ఐ కర్నూల్ మండల కార్యదర్శి ప్రకాష్ సహాయ కార్యదర్శి హరికిషన్ రెడ్డి నాయకులు విశ్వనాథ్ ఎస్ఎఫ్ఐ నాయకులు పవన్ భారీగా నిరుద్యోగులు పాల్గొన్నారు.

# అల్లూరి సీతారామరాజు ఒక పోరాట స్ఫూర్తి.

**- సమాజం కోసం ప్రాణాలు అర్పించిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు.**

**- జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా.**

మన గళం,కర్నూలు కలెక్టరేట్ : అల్లూరి సీతారామరాజు ఒక పోరాట స్ఫూర్తి అని, వారి ధైర్య సాహసాలు యువతకు ఆదర్శనీయం అని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా కొనియాడారు. బుధవారం అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్బంగా కలెక్టరేట్ మిని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా టూరిజం శాఖ వారి ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు గారి చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... భారత స్వాతంత్ర్య చరిత్రలో అల్లూరి సీతారామరాజు ఒక మహోజ్వల శక్తి అని.. ఆయన జరిపిన పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయమన్నారు.సమాజం కోసం ప్రాణాలు అర్పించిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు అని అన్నారు.స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని చాటుకున్న విప్లవ వీరుడన్నారు. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితో ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యత కలిగి ఉండాలన్నారు.. అల్లూరి సీతారామరాజు ను ఆదర్శంగా తీసుకొని దేశ, సమాజ సేవలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యులు కావాలన్నారు. అల్లూరి సీతారామరాజు చరిత్రను విద్యార్థులు అంతా తప్పకుండా తెలుసుకోవాలని , అల్లూరి స్ఫూర్తి ని ఆదర్శంగా తీసుకుని నిస్సహాయ స్థితిలో ఉన్న వారిని ఆదుకోవాలని కోరారు. అల్లూరి సీతారామరాజు 1897 సంవత్సరం లో జన్మించి కేవలం 27 ఏళ్లు మాత్రమే జీవించి సమాజం కోసం ప్రాణాలు అర్పించారని తెలిపారు.దేశం కోసం, అడవి బిడ్డల సంక్షేమం కోసం పోరాడిన వ్యక్తి అల్లూరి సీతారామరాజు అన్నారు. అప్పట్లో బ్రిటిష్ వారు మన్యంలో ఉన్న గిరిజనులను ఎన్నో ఇబ్బందులకు గురిచేసేవారని, అడవి లో ఉండే ఉత్పత్తులు సేకరించి అమ్ముకునే వారిపై దమనకాండ చేస్తుండగా బ్రిటిష్ వారిపై వివిధ రకాలుగా పోరాడి వారికి విముక్తి



కల్పించిన వ్యక్తి అల్లూరి అన్నారు. ఆయన పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని దేశ యువత ముందుకు సాగాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ,సిపిఓ హిమప్రభాకర్ రాజు, కలెక్టరేట్ ఏఓ విజయశ్రీ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చిరంజీవి, జిల్లా టూరిజం అధికారి విజయ,జిల్లా కో-ఆపరేటివ్ అధికారి రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్ నిర్వహించాలి

**- పోలీస్, రెవెన్యూ, ఫైర్,ఎన్ సి సి అధికారులతో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

మన గళం,కర్నూలు కలెక్టరేట్ : అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ జిల్లాలోని కీలక ప్రదేశాల్లో సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు..బుధవారం ఉదయం సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్ నిర్వహణపై పోలీస్, రెవెన్యూ, ఫైర్, ఎన్ సి సి అధికారులతో జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మినిస్ట్రీ ఆఫ్ హోమ్ అఫైర్స్ ద్వారా మాక్ డ్రిల్ నిర్వహించాలని ఆదేశాలు వచ్చాయన్నారు.. ఆ మేరకు జిల్లాలో ఓర్వకల్లు ఎయిర్పోర్ట్, ఇతర పారిశ్రామిక ప్రాంతాలు, డిఆర్డివో , మంత్రాలయం దేవాలయం చుట్టుపక్కల గ్రామాలు, , కొండారెడ్డి బురుజు ప్రాంతం తదితర ముఖ్యమైన ప్రదేశాల్లో ఈ రోజు సాయంత్రం లోపు మాక్ డ్రిల్ నిర్వహించి నివేదిక అందచేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..రెవెన్యూ డివిజన్ అధికారులు,పోలీస్, ఫైర్, ఎన్.సి.సి.అధికారులు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కలెక్టర్ ఆదేశించారు..మినిస్ట్రీ ఆఫ్ హోమ్ అఫ్ఫైర్స్ ద్వారా జారీ చేసిన ఎస్వోపీ (స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్) ప్రకారం మాక్ డ్రిల్ నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు..మాక్ డ్రిల్ చేసే ముందు ప్రజలు భయాందోళనలకు గురి కాకుండా ముందుగా సమాచారం అందించాలని కలెక్టర్ సూచించారు.. అడిషనల్ ఎస్పీ, సబ్ కలెక్టర్, ఆర్డీవో లతో ఈ అంశంపై మాట్లాడారు.టెలి కాన్ఫరెన్స్ లో సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, అడిషనల్ ఎస్పీ, డి ఆర్వో వెంకట నారాయణమ్మ, ఆర్డీవోలు భరత్ నాయక్, సందీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# డిసిసిబి అధ్యక్షుడికి ఘన సన్మానం



(మన గళం,కర్నూలు సిటి) : కర్నూలు జిల్లా టిడిపి పార్టీ సీనియర్ నాయకుడు, కోడుమూరు నియోజవర్గ టిడిపి ఇంఛార్జ్ డి విష్ణువర్ధన్ రెడ్డి కి ఘన సన్మానం జరిగింది. నగరంలోని స్థానిక నెహ్రూ నగర్ లో ఉన్న తన నివాసంలో ఆయనను కోడుమూరు జనసేన నాయకుడు సంధ్య విక్రమ్ కుమార్ కలిశారు. మర్యాదపూర్వకంగా జరిగిన ఈ భేటీలో నేత విష్ణువర్ధన్ రెడ్డిని శాలువా,గజమాలలతో సత్కరించారు. డిసిసిబి చైర్మన్ పదవి బాధ్యతలు పొందినందుకు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జనసేన పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ఆకస్మిక తనిఖీలు

మన గళం,కర్నూలు లీగల్ : కర్నూలు జిల్లా ప్రధాన న్యాయ మూర్తి మరియు న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షుడు జి. కబర్ధి,కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి, శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ వెంకట హరినాధ్, అసిస్టెంట్ కమీషనర్ అఫ్ లేబర్ ఆఫీసర్ సాంబశివరావు, ఐ సి డి ఎస్, ప్రాజెక్ట్ డైరెక్టర్ నిర్మల ,,కర్నూలు చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శారద , డిస్టిక్ ఎడ్యుకేషన్ ఆఫీస్ డిసిబి సెక్రటరీ నాగరాజు,చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ జుబేదాబేగం , బాల కార్మికులను గుర్తించడానికి ప్రత్యక్షంగా కదం కదిపారు. సంబంధిత శాఖ అధికారులు, మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ప్రాజెక్ట్ మేనేజర్, జాతీయ బాల శ్రమ ప్రాజెక్ట్, కర్నూలు, జిల్లా ప్రొబేషనరీ అధికారి, కౌన్సెలర్, సివిల్ సొసైటీ వారు, పోలీసు, జువెనైల్ సంక్షేమం మొదలైన అధికారుల సహకారంతో కర్నూలు పట్టణంలో బృందంగా వెళ్ళి పాతబస్టాండ్, రాజ్ విహార్, పెద్ద మార్కెట్, ఆనంద్ థియేటర్,భూపాల్ కాంప్లెక్స్ మొదలగు ఏరియాలలో, షాప్స్ లలో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో ఐదు మంది బాల కార్మికులను గుర్తించి వారికి వల్లి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారి తల్లిదండ్రులకు అప్పగించారు.జిల్లాను బాలల స్నేహపూర్వక జిల్లాగా తీర్చిదిద్దాడానికి సిబ్బంది అందరూ సమిష్టిగా పనిచేయాలని




చెప్పారు. ఎవ్వరికైనా, ఎప్పుడైనా, ఎక్కడైనా షాప్స్ నందు బాల కార్మికులు కనిపిస్తే లీగల్ సర్వీసెస్ టోల్ ఫ్రీ నెంబర్ 15100 లేదా చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 కు తెలుపవలసినదిగా కోరుచున్నామని తెలియజేయడమైనది . ఈ కార్యక్రమంలో సంబందిత శాఖల వారందరూ పాల్గొన్నారు.

# కార్మిక హక్కుల కోసం మే 20న జరిగే సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయండి

**- సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి విజయ రామాంజనేయులు**

మన గళం,కర్నూలు కొత్తబస్టాండ్ : మే 20 న కార్మిక హక్కుల కోసం కనీస వేతనం అమలు చేయాలని కోరుతూ దేశవ్యాప్త సమ్మె జరుగుతున్న సందర్భంగా సిఐటియు నగర కమిటీ ఆధ్వర్యంలో ఎన్ ఆర్ పేట అర్బన్ హెల్త్ సెంటర్ కు ఆశ వర్కర్స్ తో కలిసి మెడికల్ ఆఫీసర్ గారికి సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి విజయ రామాంజనేయులు ఆధ్వర్యంలో సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది, ఆయన మాట్లాడుతూ దేశంలో ఉండే కార్మికులందరికీ కార్మిక చట్టాలు అమలు చేయకపోవడం వలన పని భద్రత కరువై కనీస వేతనం కూడా అమలు రావడంలేదని అలాగే ఆశ వర్కర్స్ కు ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని సుప్రీంకోర్టు చెప్పినా ఇప్పటివరకు కోర్టు మాటలు అమలు చేయక నిర్లక్ష్యం వహిస్తూ కార్మికులకు పని ఒత్తిడికి గురి చేసే విధంగా వారు నివాసం ఉండే ప్రాంతం కాకుండా వేరే చోటికి బదిలీ చేయడం వలన రవాణా ఖర్చులకే వారి జీతం సరిపోతుందని వారు కుటుంబాన్ని ఎలా పోషించుకో గలరని ఆయన ప్రశ్నించారు, ప్రభుత్వాలు మారినప్పుడల్లా అధికార పార్టీకి సంబంధించిన కార్యకర్తలు ఆశ వర్కర్లపై ఒత్తిడి పెంచి అక్రమంగా డ్యూటీ నుండి తొలగిస్తున్నారని బాధ వ్యక్తం చేశారు, అనేక రకాల సర్వేల పేరుతో ఆశ వర్కర్లను ఒత్తిడికి గురి చేస్తూ సమయంతో సంబంధం లేకుండా నిరంతరం పనిచేయడం వలన అనారోగ్యాలకు గురవుతూ కూడా పేదలకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించడమే కాకుండా ప్రభుత్వం ప్రకటించిన ప్రతి కార్యక్రమానికి సారధులుగా నిలుస్తున్నారని వారి కష్టాన్ని గుర్తించాలని డిమాండ్ చేశారు, బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్లకు కారు చౌకగా అమ్మేస్తూ కార్మికుల పైన ఒత్తిడి చేస్తూ ఉద్యోగాలను ఊడదీస్తుందని బ్రిటిష్ వారి కాలంలో పోరాటం చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ కార్మిక కోర్టులను అమలు చేసే రకంగా కార్మికులను బానిసలుగా మార్చే పద్ధతిని కొనసాగిస్తున్నారని తెలిపారు,ఉద్యోగ కార్మికులను సంఘటిత కార్మికులను అసంఘటిత కార్మికులను మోసం చేసే విధానాలను అమలు చేయడం వలన మే 20న కేంద్ర కార్మిక సంఘాలు రైతు సంఘాలు వ్యవసాయ కార్మిక సంఘాలు ఇతర సంస్థలు కలిపి హక్కుల కోసం చేసే సమ్మెను జయప్రదం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ లలితమ్మ, సలోమి, చంద్రకళ, నాగేశ్వరమ్మ, కమల్బీ తదితరులు పాల్గొన్నారు.పిలుపు నిచ్చారు




మే 20 న కార్మిక హక్కుల కోసం కనీస వేతనం అమలు చేయాలని కోరుతూ దేశవ్యాప్త సమ్మె జరుగుతున్న సందర్భంగా సిఐటియు నగర కమిటీ ఆధ్వర్యంలో ఎన్ ఆర్ పేట అర్బన్ హెల్త్ సెంటర్ కు ఆశ వర్కర్స్ తో కలిసి మెడికల్ ఆఫీసర్ గారికి సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి విజయ రామాంజనేయులు ఆధ్వర్యంలో సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది, ఆయన మాట్లాడుతూ దేశంలో ఉండే కార్మికులందరికీ కార్మిక చట్టాలు అమలు చేయకపోవడం వలన పని భద్రత కరువై కనీస వేతనం కూడా అమలు రావడంలేదని అలాగే ఆశ వర్కర్స్ కు ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని సుప్రీంకోర్టు చెప్పినా ఇప్పటివరకు కోర్టు మాటలు అమలు చేయక నిర్లక్ష్యం వహిస్తూ కార్మికులకు పని ఒత్తిడికి గురి చేసే విధంగా వారు నివాసం ఉండే ప్రాంతం కాకుండా వేరే చోటికి బదిలీ చేయడం వలన రవాణా ఖర్చులకే వారి జీతం సరిపోతుందని వారు కుటుంబాన్ని ఎలా పోషించుకో గలరని ఆయన ప్రశ్నించారు, ప్రభుత్వాలు మారినప్పుడల్లా అధికార పార్టీకి సంబంధించిన కార్యకర్తలు ఆశ వర్కర్లపై ఒత్తిడి పెంచి అక్రమంగా డ్యూటీ నుండి తొలగిస్తున్నారని బాధ వ్యక్తం చేశారు, అనేక రకాల సర్వేల పేరుతో ఆశ వర్కర్లను ఒత్తిడికి గురి చేస్తూ సమయంతో సంబంధం లేకుండా నిరంతరం పనిచేయడం వలన అనారోగ్యాలకు గురవుతూ కూడా పేదలకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించడమే కాకుండా ప్రభుత్వం ప్రకటించిన ప్రతి కార్యక్రమానికి సారధులుగా నిలుస్తున్నారని వారి కష్టాన్ని గుర్తించాలని డిమాండ్ చేశారు, బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్లకు కారు చౌకగా అమ్మేస్తూ కార్మికుల పైన ఒత్తిడి చేస్తూ ఉద్యోగాలను ఊడదీస్తుందని బ్రిటిష్ వారి కాలంలో పోరాటం చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ కార్మిక కోర్టులను అమలు చేసే రకంగా కార్మికులను బానిసలుగా మార్చే పద్ధతిని కొనసాగిస్తున్నారని తెలిపారు,ఉద్యోగ కార్మికులను సంఘటిత కార్మికులను అసంఘటిత కార్మికులను మోసం చేసే విధానాలను అమలు చేయడం వలన మే 20న కేంద్ర కార్మిక సంఘాలు రైతు సంఘాలు వ్యవసాయ కార్మిక సంఘాలు ఇతర సంస్థలు కలిపి హక్కుల కోసం చేసే సమ్మెను జయప్రదం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ లలితమ్మ, సలోమి, చంద్రకళ, నాగేశ్వరమ్మ, కమల్బీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రయోజన సేవల శాశ్వత లోక్ అదాలత్ లో కేసు సత్వర పరిష్కారం



మన గళం,కర్నూలు లీగల్ : తలముడిపి గ్రామం, మిడ్తుర్ మండలం, నంద్యాల జిల్లా నివాసి అయిన వి.సతీష్ కుమార్ (వాది) 2021లో నంద్యాలలోని ఆర్.జి.ఎం.ఇంజనీరింగ్ కళాశాల (ప్రతివాది) నంద్యాల్ లో ప్రభుత్వ ఇంజనీరింగ్ సీటు వచ్చింది. వాది 2021 సంవత్సరంలో ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ కోర్సులో చేరారు. వాది కాలేజీకి 10 రోజులు మాత్రమే హాజరయ్యారు, అతని అనారోగ్య పరిస్థితి కారణంగా అతను కాలేజీకి హాజరు కాలేదు. 21.10.2024న వాది కళాశాల నుండి తన పది,ఇంటర్, ఇతర సర్టిఫికేట్‌లను తిరిగి ఇవ్వాలని ప్రతివాదిని అభ్యర్థించారు, అయితే ప్రతివాది వాది ప్రతి సంవత్సరం (4 సంవత్సరాలు) రూ.70,000/- మరియు యూనివర్సిటీ ఫీజు రూ.30,000/- మొత్తం రూ.3,00,000/- చెల్లించాలని డిమాండ్ చేశారు. వాది మరియు అతని కుటుంబం కూలీ పనులతో జీవిస్తున్నారు మరియు వారికి ఇతర ఆదాయ వనరులు లేవు. ఆర్మీ ఉద్యోగానికి క్వాలిఫై అయినందున వాది తన ఒరిజినల్ సర్టిఫికెట్లను ప్రతివాదిని ఇవ్వమని కోరాడు కాని వారు స్పందించలేదు. ప్రతివాది యొక్క నిర్లక్ష్య వైఖరి మరియు సర్టిఫికేట్‌లను తిరిగి ఇవ్వడంలో సేవా లోపం వల్ల మానసికంగా బాధపడ్డారని వాది తెలియచేసారు. ఈ విషయం లో వాది శాశ్వత లోక్ అదాలత్ ను ఆశ్రయించారు. అదాలత్ వారు కళాశాల వారికి నోటిసు జారి చేసి ఇరు పార్టీలకు ఆమోధయోగ్యమైనటువంటి పరిష్కారాన్ని సూచించారు. రాజీ సమయంలో ప్రతివాది తమ కళాశాలలో వాది డిపాజిట్ చేసిన సర్టిఫికేట్ లను లోక్ అదాలత్ బెంచ్ సమక్షంలో వాదికి అందజేశారు. శాశ్వత లోక్ అదాలత్ అధ్యక్షుడు ఎం. వెంకట హరినాథ్ ,, సభ్యులు టి.శివ శంకర్ రెడ్డి, డి. రాజు బాబు ఆధ్వర్యంలో, వాది, ప్రతివాది వారి సమక్షం లో రాజీ పరిష్కారం జరిగింది. ఆ విధంగా కేసు సత్వరంగా మరియు సామరస్యపూర్వకంగా పరిష్కరించబడింది. కర్నూలు ప్రజలకు తెలియచేయడం ఏమనగా ప్రజా వినియోగ సేవలకు సంబంధించి ఏవైనా కేసులు ఉంటే శాశ్వత లోక్ అదాలత్ ను సంప్రదించి ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టకుండా సత్వరంగా పరిష్కరించుకోగలరు. శాశ్వత లోక్ అదాలత్ లో రాజి ద్వారా కాని లేదా తీర్పు ద్వారా కాని కేసు పరిష్కారం జరిగితే, అటువంటి తీర్పుపై అప్పీలు లేదు.

# సంపాదకీయం

అనారోగ్యాన్ని'కొని' తెచ్చుకోవద్దు!

మండు వేసవికాలం. రంగురంగుల మామిడి పండ్లతో మార్కెట్లు కళకళలాడు తుంటాయి. "పళ్లల్లో రారాజు" అని ముద్దుగా పిలుచుకునే ఈపండు కోసం అందరూ ఎదురుచూస్తుంటారు. అయితే, ఈమధ్యకాలంలో "అంతా మాయాబజార్" అన్న చందంగా, సహజ సిద్ధంగా కాకుండా కృత్రిమ పద్ధతుల్లో మామిడి పండ్లను త్వరగా పండించేస్తున్నారు. ఇలాంటి "పైపూతలు" పూసిన పండ్ల వల్ల ప్రజల ఆరోగ్యం ఆగమవుతున్నదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మార్కెట్‌కు వచ్చిన మామిడి పండ్లు మంచివా? లేదంటే కృత్రిమంగా పండించినవా? వాటిని ఎలా గుర్తించాలన్న విషయంలో ప్రజలకు సరైన అవగాహన లేదు. దీంతో అనారోగ్యాన్ని 'కొని'తెచ్చుకుంటున్నారు. తెలుగు రాష్ట్రాల్లో బంగనపల్లి, నీలం, రసం, తోతాపురి, బేనిషన్ వంటి రకాలకు మంచి పేరుంది. కానీ, నాసిరకం పండ్లను గుర్తించక అనారోగ్యం బారినపడుతున్నారు. మామిడి కాయలను "నిమిషాల్లో నిప్పులు కక్కేలా" పండించడానికి వ్యాపారులు ఎక్కువగా వాడుతున్న రసాయనం కార్బైడ్, దీనినే కాల్షియం కార్బైడ్ అని కూడా అంటారు. ఇది చూడటానికి పైకి మెత్తగా లోపల వెన్నపూస అన్నట్లు తెల్లగా లేదా బూడిద రంగులో ఉంటుంది. ఈ కార్బైడ్‌ను మామిడి కాయల మధ్యలో పెట్టి నీళ్లు చల్లితే చాలు, అగ్గి రాజుకున్నట్టు ఎసిటిలీన్ అనే వాయువు విడుదలవుతుంది. ఇది సహజంగా పండ్లు పండడానికి కారణమయ్యే ఇథిలీన్ వాయువును పోలి ఉన్నప్పటికీ, అసలు సిసలైంది కాదు, అనేక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. కొంతమంది వ్యాపారులు తక్కువ ఖర్చు ఎక్కువ లాభం అనే సూత్రంతో నిషేధిత రసాయనమైన ఇథిఫోన్‌ను కూడా అధిక మోతాదులో వాడుతున్నారు. ఈ రసాయనాన్ని మామిడి పండ్లు ముగ్గేందుకు ప్రత్యక్షంగా ఉపయోగిం చడానికి అనుమతి లేదు. ఇది కూడా ఇథిలీన్‌ను విడుదల చేస్తుంది, కానీ దీని అధిక వినియోగం పండ్ల నాణ్యతనుమట్టి కొట్టేలా చేస్తుంది, ఆరోగ్యానికి 'చేటు చేస్తుంది. ఇథిఫోన్‌ను పొడి రూపంలో చిన్న సాచెట్‌లలో ప్యాక్ చేసి పండ్లతో నేరుగా సంబంధం లేకుండా ఉపయోగించవచ్చు. ఈ సాచెట్‌లు ఇథిలీన్ గ్యాస్‌ను విడుదల చేస్తాయి. తద్వారా పండ్లు పండుతాయి. అయితే, ఇథిఫోన్‌ను నేరుగా పండ్లపై చల్లడం లేదా అధిక మోతాదులో ఉపయోగించడం ఆహార భద్రత ప్రమాణాల సంస్థ (ఎఫ్ఎస్-ఎస్ఎఐ) నిబంధనలకు విరుద్ధం. ఎఫ్ఎస్ఎస్ఎఐ చట్టాల ప్రకారం కాకుండా విరుద్ధంగా వీటిని వాడితే "మూల్యం చెల్లించక తప్పదు". ఈ విషయంలో కోర్టులు కూడా కాల్షియం కార్బైడ్ వాడకాన్ని తీవ్రంగా పరిగణించాయి. ఢిల్లీ హైకోర్టు దీన్ని విషం ఇవ్వడం తో సమానమని "తీర్పు చెప్పింది". ఇతర రాష్ట్రాల కోర్టులు కూడా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించాయి.

కార్బైడ్, ఇథిఫోన్ వంటివాటితో పండించిన మామిడి పండ్లను తింటే ఆరోగ్యం గుల్లనే అవుతుంది. కార్బైడ్‌లో ఆర్సెనిక్, ఫాస్పరస్ వంటి విషపు కుంపట్లు ఉంటాయి. వీటి ప్రభావంతో తలనొప్పి, కళ్లు తిరగడం, వికారం, వాంతులు, కడుపు నొప్పి, అతిసారం వంటి సమ స్యలు చుట్టుముడతాయి. దీర్ఘకాలికంగా ఇది నాడీ వ్యవస్థను కుప్పకూల్చే ప్రమాదం ఉంది. గర్భిణులు, పిల్లలపై దీని ప్రభావం ఉంటుంది. ఇంకా చర్మంపై దద్దుర్లు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, కడుపులో మంట వంటి ఇబ్బందులు కూడా ఉంటాయి. ఇది కాలేయం, మూత్రపిండాలపై ప్రభావం చూపుతుంది.దీన్ని గుర్తించేదెలా?అన్న సందేహం ఎవరికైనా వస్తుంది. సహజంగా పండిన పండ్లు ఒకే రంగులా ఉండదు, అక్కడక్కడ కొద్దిగా ఆకుపచ్చగా ఉంటాయి. కృత్రిమంగా పండించినవి మాత్రం మెరుగు పెట్టినట్టు ఒకే రంగులో మెరిసిపోతుం టాయి. సహజ పండ్లకు నోరూరించే తీయటి వాసన ఉంటుంది, కానీ వీటికి అంత వాసన ఉండదు, లేదా రసాయనాల ముక్కు చీదుకునే వాసన వస్తుంది. సహజ పండ్లు మెత్తగా ఉంటే, కృతిమపండ్లు పైకి మెత్తగా ఉన్నా లోపల రాయిలా గట్టిగా ఉంటాయి. కొన్నిసార్లు వాటిపై నల్లటి మచ్చలు కూడా కనిపిస్తాయి.రుచిలో కూడా తేడా ఉంటుంది, సహజ పండ్లు పూర్తిగా తియ్యగా ఉంటే, వీటికి రుచి అంతగా ఉండదు లేదా పుల్లగా అనిపించవచ్చు. ఒకవేళ మీరు పొర పాటున ఇలాంటి పండ్లను కొంటే, వాటిపై ఉండే రసాయనాలను కొంత వరకు తగ్గించడానికి నీటితో బాగా కడగడం, ఉప్పు నీటిలో, వెనిగర్ లేదా బేకింగ్ సోడా ద్రావణంలో నానబెట్టడం వల్ల ఉపరి తలంపై ఉండే రసాయనాలు కొంత వరకు పనిచేస్తా యి. కానీ పూర్తిగా తొలగించలేమన్నది గుర్తుంచు కోవాలి. అధికారులు కూడా కృత్రిమపండ్లు అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. మార్కెట్లలో విరివిగా నాణ్యత పరీక్షలు చేయాలి.ప్రజలకు కూడా సరైన అవగాహన కల్పించాలి. ఇది ప్రభుత్వాల బాధ్యతగా భావించాలి.

# విద్యుత్ ఛార్జీలను తగ్గించాలి

**– సీపీఎం నేతల డిమాండ్**



మన గళం,కర్నూలు సిటి : సెకి ఒప్పందాన్ని రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్లు బిగించకూడదని విద్యుత్ చార్జీలు తగ్గించాలని కోరుతూ రెండవ వార్డు కల్లా వీధిలో ప్రచారం చేయడం జరిగింది ఈ సందర్భంగా మా ఇంటికి స్మార్ట్ మీటర్లు వద్దే వద్దు తక్షణమే కరెంట్ చార్జీలను తగ్గించాలనే స్టిక్కర్లను అతికించడం జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక నాయకులు నూర్ భాషా, అధ్యక్షతన సిపిఎం పార్టీ నగర కార్యదర్శి ఎం రాజశేఖర్, నగర కార్యదర్శి వర్గ సభ్యులు, ఎస్ ఎం డి షరీఫ్, శాఖ కార్యదర్శి, ఎస్ డి ఖాజా పాషా తదితరులు కలిసి, మాకు స్మార్ట్ మీటర్లను బిగించవద్దు.అనే స్టిక్కర్లను అతికించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం నగరకార్యదర్శి ,ఎం రాజశేఖర్ కార్యదర్శి వర్గ సభ్యులు ,ఎస్ ఎం డి షరీఫ్, నగర నాయకులు ఖాజా పాషా లు మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం నుంచి వచ్చిన ఆదేశాలను నాటి ముఖ్య మంత్రి వై యస్ జగన్మోహన్ రెడ్డి , నాడు ఆదానీ దగ్గర 17 లక్షల 500 కోట్లు కోట్ల రూపాయలు లంచం తీసుకొని సేఖి ఒప్పందాన్ని చేసుకున్నారని, దాన్ని మేము చెప్పడమే కాకుండా ,టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు కూడా ప్రకటించారాని కానీ నేడు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు గారు దాన్ని కొనసాగిస్తున్నారని , ఇది సరైనది కాదని, తక్షణమే రద్దు చేయాలని సీఎం చంద్రబాబునాయుడు ను డిమాండ్ చేశారు. ప్రజలపై మో యలేని భారాన్ని వేస్తున్నారాని తక్షణమే విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని వారు డిమాండ్ చేశారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రజలను విద్యుత్ ఛార్జీలను , నిత్య అవసర వస్తువుల ధరలను పెంచి ప్రజలను దోచుకుందని, అందుకే మన రాష్ట్ర ప్రజానీకం వైసీపీ ప్రభుత్వాన్ని తుంగలో తొక్కారని , తెలుగుదేశం పార్టీ విద్యుత్ చార్జీలను పెంచమని, స్మార్ట్ మీటర్లు పెట్టమని , దానికి మేము వ్యతిరేకమని హామీ ఇచ్చినందుననే కూటమి ప్రభుత్వానికి పగ్గాలు ఇచ్చారని ,అది మరచి,ఈ స్మార్ట్ మీటర్లకు తెలుగుదేశం ప్రభుత్వ దగ్గర ఉండి బిగించడం ప్రజలను మోసం చేయడం కాదా అని వారు ప్రశ్నించారు. వ్యతిరేకమని పలికిన టీడీపీ కూటమి ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వచ్చిన తర్వాత స్మార్ట్ మీ టర్లను బిగించడంమే కాకుండా పేద ,మధ్య తరగతి ప్రజలపై విద్యుత్ ఛార్జి లు పెంచి భా రాలువేస్తా ఉన్నారని టిడిపి కూటమి పై విరుచుకోబడ్డారు . తక్షణమే సఖి ఒప్పందాన్ని రద్దు చేసి, విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని ,స్మార్ట్ మీటర్ల బిగించకూడదని వారు డిమాండ్ చేశారు .లేనిపక్షంలో విద్యుత్ ఛార్జీలను గనుక పెంచి ప్రజలపై మొయలేని భారాలు వేస్తే గతంలో టిడిపికి పట్టిన గతే పడుతుందని వారు హెచ్చరించారు . స్టికర్ అతికించే కార్యక్రమంలో, సిపిఎం పార్టీ నాయకులు ,నూర్ అహ్మద్, ఎం డి రఫీక్, మహబూబ్ భాష, అబ్దుల్ రహమాన్,ఖాజా భాష, గూడూరు ఖలీల్, గౌస్ బాషా, మాలిక్, జావిద్ , జహీర్, వాజిద్ భాష, షేక్షా వలి, ఫర్హాన్,మహమ్మద్, షాష, అబ్బాస్ ,తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా రూపకల్పనకు సహకరించాలి

**– ఆర్వో, నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు**



మన గళం,కర్నూలు నగరపాలక సంస్థ : కర్నూలు నియోజకవర్గానికి సంబంధించి ఓటరు జాబితా రూపకల్పన, నవీకరణకు రాజకీయ పార్టీలు సహకరించాలని నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు కోరారు. బుధవారం నగరపాలక కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్వో మాట్లాడుతూ.. కొత్త ఓటరు నమోదు, మార్పుచేర్పులు, తొలగింపునకు కేంద్ర ఎన్నికల సంఘం అవకాశం ఇచ్చిందని, దీనిని సక్రమంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలన్నారు. ఎవరైనా చిరునామా, పోలింగ్ బూత్ మార్పు, చనిపోయిన వ్యక్తుల ఓటరు తొలగింపునకు స్థానిక బియల్వోను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ తహశీల్దార్ ధనుంజయ, సూపరింటెండెంట్ సుబ్బన్న, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

**– 76 సెంటర్లలో ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు.**

**– జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య**

మన గళం,కర్నూలు కలెక్టరేట్ : మే12 వ తేది నుండి 20వ తేది వరకు నిర్వహించే ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలను76 సెంటర్లలో పకడ్బందీగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య సంబధిత అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల ముందస్తు ఏర్పాట్లపై జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు మే12 వ తేది నుండి 20 వ తేది వరకు ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలను76 సెంటర్లలో పకడ్బందీగా నిర్వహించాలని సంబంధిత అధికారులు ఆదేశించారు.మొదటి సంవత్సరం నిర్వహించే ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలకు 15501 మంది జనరల్ విద్యార్థులు, 791 మంది ఒకేషనల్ కోర్సు కు సంబంధించిన విద్యార్థులు మొత్తం 16292 మంది విద్యార్థులు 52 సెంటర్లలో పరీక్షలు వ్రాస్తున్నారని,2 వ సంవత్సరానికి సంబంధించి 4437 మంది జనరల్ విద్యార్థులు, 595 మంది ఒకేషనల్ కోర్సు కు సంబంధించిన విద్యార్థులు మొత్తం రెండో సంవత్సరానికి 5032 అంది విద్యార్థులు 24 సెంటర్లలో పరీక్షలు వ్రాస్తున్నారన్నారు, ఈ పరీక్షల నిర్వహణకు ఆయా శాఖల అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.. ప్రశ్న పత్రాలను ఆయా పరిధిలోని పోలీస్ స్టేషన్లో భద్రపరచడం జరిగిందని, ప్రశ్నపత్రాలను పరీక్ష కేంద్రాల వద్దకు ఎస్కార్ట్ తో తీసుకొని వెళ్లాలని, ఉదయం పరీక్షల నిర్వహణ అనంతరం ఎస్కార్ట్ తో పోస్ట్ ఆఫీస్ వద్దకు తీసుకొని వెళ్లి పోస్టల్ ద్వారా పంపించవలసి ఉంటుందన్నారు, సాయంకాలం నిర్వహించిన పరీక్ష పత్రాలను పోలీస్ స్టేషన్ల నందు భద్రపరిచి మరుసటి దినము ఆ పరీక్ష పత్రాలను పోస్ట్ ఆఫీస్ కు ఎస్కార్ట్ తో తీసుకువెళ్లాలని, పరీక్ష కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారుల ను ఆదేశించారు. మున్సిపాలిటీ వారు పరిష కేంద్రాల వద్ద త్రాగునీటి సదుపాయం కల్పించాలని, పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉండేలా చూడాలని జాయింట్ కలెక్టర్ మున్సిపాలిటీ వారిని ఆదేశించారు. జిల్లా పంచాయతీ వారు. రూరల్ ప్రాంతంలో పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులకు త్రాగునీటి సదుపాయం కల్పించాలని, పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాలను శుభ్రం ఉండేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ డిపిఓ కార్యాలయం సిబ్బందిని ఆదేశించారు. విద్యాశాఖ వారు పరీక్షల సమయంలో ఆర్ఐఓ సమన్వయంతో ఇన్విజిలేటర్స్ ను ఏర్పాటు చేసుకోవాలన్నారు.రెవిన్యూ డిపార్ట్మెంట్ వారు పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలయ్యేలా చూడాలని, పరీక్ష కేంద్రాల నిర్వహణలో ఫ్లేయింగ్ స్క్వాడ్ నందు ఇద్దరు రెవిన్యూ అధికారులు ఉండేలా చూడాలని అన్నారు. లేబర్ డిపార్ట్మెంట్ వారు పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాలలో జిరాక్స్ సెంటర్ లను క్లోజ్ చేయించాలన్నారు. ఏపీఎస్ఆర్టీసీ వారు విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా తగినన్ని బస్సులు ఆ రూట్లో తిరిగేలా చూడాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ వారు పరీక్ష కేంద్రాల వద్ద ఓఆర్ ఎస్ ఎస్ ప్యాకెట్లు,ఫస్ట్ ఎయిడ్ కిట్లను అందుబాటులో ఉంచుకొని ఆశా వర్కర్లను కూడా అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. పోస్టల్ డిపార్ట్మెంట్ పరీక్ష కేంద్రాల నుండి వచ్చినటువంటి పత్రాలను జాగ్రత్తగా పోస్ట్ చేసేలా చూడాలన్నారు. ఏపీ ఎస్పీడీసీఎల్ వారు పరీక్ష కేంద్రాల లో విద్యుత్ అంతరాయం కలవకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. డివిఈవో వారు ఆర్ఐవో వారి సమన్వయంతో పరీక్షలు విజయవంతంగా నిర్వహించుకునేలా చూడాలన్నారు.సంబంధిత శాఖల అధికారులందరూ సమన్వయంతో విధులు నిర్వహించి పరీక్షలను పకడ్బందీగా విజయవంతంగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ ఓ గురువయ్య శెట్టి, డివిఈఓ సురేష్ బాబు, జడ్పీ సీఈవో నాసరా రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పి శాంతి కల, ఏపీ ఎస్పీడీసీఎల్, లేబర్ డిపార్ట్మెంట్, ఏపీఎస్ఆర్టీసీ, జిల్లా విద్యాశాఖ కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# ప్రతి చేనేత కార్మికుడు ఒక పారిశ్రామిక వేత్త కావాలి

**- చేనేత కార్మికులు సొసైటీ లుగా ఏర్పాటై ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలి**

**- చేనేత , జౌళి శాఖ కమిషనర్ రేఖా రాణి**

మన గళం,కర్నూలు కలెక్టరేట్ : ప్రతి చేనేత కార్మికుడు ఒక పారిశ్రామిక వేత్త కావాలని చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖా రాణి పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో చేనేత కార్మికుల ఐడి కార్డులు, సొసైటీ ఏర్పాటు తదితర అంశాల పై సంబంధిత అధికారులతో చేనేత ,జౌళి శాఖ కమిషనర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ చేనేత కార్మికులు సొసైటీ లుగా ఏర్పాటై ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలని సూచించారు.. సొసైటీ లుగా ఏర్పడినప్పుడే ముద్ర రుణాలు, హెల్త్ ఇన్సూరెన్స్, యార్న్ సబ్సిడీ వంటి ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా వినియోగించుకునే అవకాశం ఉంటుందని ఆమె పేర్కొన్నారు.. 2 వేల 849 మంది చేనేత కార్మికులకు పెన్షన్ లు ఇస్తున్నారని, అయితే కేవలం 3 సొసైటీ లు మాత్రమే యాక్టివ్ గా ఉన్నాయన్నారు..అర్హులైన చేనేత కార్మికులు అందరూ సొసైటీ లుగా ఏర్పాటు చేసేలా తగిన చర్యలు తీసుకోవాలని కమిషనర్ డీఆర్డీఏ, మెప్మా, చేనేత శాఖ అధికారులను ఆదేశించారు.స్వయం సహాయక సంఘాలలో ఉండే చేనేత మహిళలను క్లస్టర్లుగా ఏర్పాటు చేసి ప్రతిపాదనలు పంపినట్లయితే చేనేత ప్రక్రియలకు ఎన్ఆర్ఎల్ఎం (నేషనల్ రూరల్ లైవ్లీ హుడ్ మిషన్) కింద నిధులు చేయించేందుకు చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు.. స్కిల్ అప్గ్రేడేషన్ కింద లక్ష 50 వేల రూపాయలు, టెక్నికల్ టెక్నాలజీ అప్గ్రేడేషన్, డిజైన్ డెవలప్మెంట్ తదితర అంశాలకు దాదాపు రూ. 10 లక్షల రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు.. ఉత్పత్తులను తయారు చేసి అమ్మితే వారికి దాదాపు 5 లక్షల 82 వేల రూపాయలు లాభం వచ్చే అవకాశం ఉంటుందన్నారు.. మరల రెండవ దఫా కింద కూడా 5 లక్షల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని తద్వారా చేనేత లు పారిశ్రామిక వేత్తలుగా మారుతారన్నారు..కాంచీపురం లో చేనేత సొసైటీలు విజయవంతంగా నడుస్తున్నాయని, చేనేత కార్మికులకు స్టడీ టూర్లు ఏర్పాటు చేసి, అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు సూచించారు..కేంద్ర ప్రభుత్వం ద్వారా ఆన్లైన్ ద్వారా ఎన్రోల్మెంట్ చేసుకున్న వారికి చేనేత ఐడి కార్డులు మంజూరు చేస్తుందని, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కమిషనర్ సూచించారు .జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాలలో ఉండే చేనేత మహిళలను 30 మందిని కలిపి ఒక క్లస్టర్ గా ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిఆర్డిఏ, మెప్మా పీడీలను ఆదేశించారు.. ఇందుకు సంబంధించి గ్రూపు సభ్యులతో సమావేశాన్ని నిర్వహించుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.. అలాగే సొసైటీ ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చేనేత జౌళి శాఖ ఏడి ని ఆదేశించారు. ఎన్ ఎల్ ఆర్ ఎమ్ పథకం ప్రయోజనాలను గురించి తెలుగు లో కరపత్రాలను ముద్రించి స్వయం సహాయక సంఘాలలో ఉండే చేనేత మహిళలకు పంపిణీ చేసి అవగాహన కల్పించాలని కలెక్టర్ మెప్మా పిడి, డిఆర్డిఏ ఏపీడి లను ఆదేశించారు. ఎమ్మిగనూరు ఎంఎల్ఏ జయనాగేశ్వర రెడ్డి మాట్లాడుతూ ప్రతి చేనేతకు 365 రోజులు పని కల్పించాలన్నదే ముఖ్యమంత్రి లక్ష్యమని , ఆ దిశగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు...ఎమ్మిగనూరు లో 3 వేల నుండి 4 వేల వరకు చేనేత కార్మికులు ఉన్నారని, వారికి ఐడి కార్డులు ఇవ్వాలని ఎమ్మెల్యే కోరారు.. ఎమ్మిగనూరు ఎం ఎస్ ఎమ్ ఈ పార్కు లో ముందుగా 25 ఎకరాల్లో మౌలిక వసతులు, ఎకో సిస్టమ్, ఎఫ్లుయెంట్ ట్రీట్మెంట్ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు..ఎమ్మిగనూరు చీరలకు విశిష్టత ఉందని, ఎమ్మిగనూరు బ్రాండ్ కు ప్రత్యేకత తీసుకువచ్చి చేనేత కార్మికులను ఆదుకునేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కమిషనర్ ను కోరారు..సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, హ్యాండ్లూమ్ ఏడి నాగరాజారావు, ఎమ్మిగనూరుచేనేత కార్మికులు, మెప్మా పీడీ నాగ శివ లీల, డిఆర్డియే ఎపిడి, ఎల్డీఎం తదితరులు పాల్గొన్నారు.

# మన్యం వీరుడు శ్రీ అల్లూరి సీతారామరాజుకు ఘన నివాళి

**- జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్**

మన గళం,నంద్యాల కలెక్టరేట్ : స్వాతంత్ర సముపార్జన కోసం అలుపెరగని పోరాటం చేసిన మహనీయుడు అల్లూరి సీతారామరాజు అని జిల్లా రెవెన్యూ అధికారి డి. రామునాయక్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో అల్లూరి సీతారామరాజు 101వ వర్ధంతి సందర్భంగా డిఆర్ఓ వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ రవికుమార్, జిల్లా పర్యాటక అధికారి సత్యనారాయణమూర్తి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి డి.రామునాయక్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య పోరాట సమయంలో స్వాతంత్ర సముపార్జన కోసం అలుపెరగని పోరాటం చేసిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు అని కొనియాడారు. బ్రిటిషర్ల పాలనలో ప్రజలు అనుభవిస్తున్న దురాగతాలను తెలుసుకొని వాటిని అరికట్టడానికి అందరినీ ఏకీకృతం చేసి బ్రిటిషర్ల పైకి విప్లవాన్ని ప్రారంభించారన్నారు. ఈ విప్లవ పోరాటంలో ఎందరో విప్లవ యోధులు వారికి చేయుతగా నిలవడంతో బ్రిటిషర్లపై పలు దఫాలుగా దాడి చేశారని తెలిపారు. ఇదే సమయంలో సీతారామరాజు ఆచూకీ కోసం బ్రిటిష్ ప్రభుత్వం మన్యంలోని గిరిజనులను లెక్కలేని ఇబ్బందులకు గురిచేయడంతో తన వల్ల సామాన్య ప్రజలు ఇబ్బంది పడకూడదని 1924వ సంవత్సరం మే నెల 7వ తేదీన మంప ప్రాంతంలో అల్లూరి సీతారామరాజు బ్రిటిష్ సైనికులు బంధించారన్నారు అనంతరం కొయ్యూరు సైనిక శిబిరంలో మేజర్ గుడాల్ వారిని కాల్చి చంపడం జరిగిందన్నారు. 1922 నుండి 1924 వరకు రెండు సంవత్సరాల పాటు మన్యం ప్రాంతంలో అసమానమైన వీరునిగా దేశ స్వాతంత్రం కోసం తృణ ప్రాయంగా ప్రాణాలను విడిచిన మహనీయుడు అల్లూరి సీతారామరాజు అని అన్నారు. అల్లూరి సీతారామరాజు అలుపెరుగని పోరాట స్ఫూర్తిని జీవితంలో అవలంబించుకొని ఉన్నత లక్ష్యాల సాధనకు కృషి చేయాలని డిఆర్ఓ సూచించారు.

# దళిత జనబాంధవుడు దామోదరం సంజీవయ్య

**- సిటీ అధ్యక్షులు షేక్ జిలాని భాష**



మన గళం,కర్నూలు పాతబస్తీ : దళిత జనబాంధవుడు దామోదరం సంజీవయ్య గారని కర్నూలు సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష గారు అభిప్రాయపడ్డారు. దామోదరం సంజీవయ్య గారు నలుగురు ప్రధానమంత్రుల క్యాబినెట్లో మంత్రిగాను, రెండుసార్లు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాను, రాష్ట్ర ముఖ్యమంత్రిగా అత్యున్నత పదవులు అలంకరించారని ఆయన ఎలాంటి ఆస్తులు సంపాదించలేదని అలాంటి మహోన్నత వ్యక్తి మన కర్నూలు జిల్లాలో జన్మించడం మనకు ఎంతో గర్వకారణమని జిలాని భాష ద్వారా అభిప్రాయపడ్డారు. ముందుగా శ్రీ దామోదరం సంజీవయ్య గారి 53 వ వర్ధంతి సందర్భంగా పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ కార్యాలయంలో దామోదరం సంజీవయ్య గారి చిత్ర పటమునకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయం ముందు గల దామోదరం సంజీవయ్య గారి కాంస్య విగ్రహమునకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు గారు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మహేంద్ర నాయుడు, కోడుమూరు కోఆర్డినేటర్ అనంత రత్నం మాదిగ, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎస్సీ బజారన్న, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్, జిల్లా మహిళ కాంగ్రెస్ ఎస్ ప్రమీల, ఏ వెంకట సుజాత కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సుభాన్, జి వెంకటస్వామి, షేక్ రియాజుద్దీన్, ఈ లాజరస్, సయ్యద్ ఖాద్రి పాష, సయ్యద్ నవీద్, అబ్దుల్ హై, డబ్ల్యూ సత్యరాజు, ఏం సౌలురాజు, బి సుబ్రహ్మణ్యం, బిటి స్వామి, ఐ ఎన్ టి యు సి సెక్రెటరీ ఆర్ ప్రతాప్, డి సంజీవయ్య, దస్తగిరి మొదలగువారు పాల్గొన్నారు.

# ఆకస్మిక విపత్తులపై మాక్ డ్రిల్ నిర్వహించండి

**- మాక్ డ్రిల్ పై సమీక్షా సమావేశం నిర్వహించిన జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్, జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా**

**- రామ్ నాథ్ థియేటర్ సర్కిల్ లో మాక్ డ్రిల్స్ నిర్వహణ**




మన గళం,నంద్యాల కలెక్టరేట్ : భారతదేశం-పాకిస్తాన్ ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆకస్మిక విపత్తులపై నంద్యాల పట్టణంలో మాక్ డ్రిల్ నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్, జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణాలు సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలలో మాక్ డ్రిల్ నిర్వహణపై సంబంధించి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్, ఎస్పిలు మాట్లాడుతూ మాక్ డ్రిల్ అనేది ఉగ్రవాద దాడులు, ప్రకృతి వైపరీత్యాలు లేదా సామూహిక ప్రమాదాల వంటి సంక్షోభాలను ఎదుర్కోవడంతోపాటు పరిసర ప్రాంతాల్లోని ప్రజలను అప్రమత్తం చేసి అవగాహన కల్పించేందుకు ఉపయోగపడుతుందన్నారు. భారతదేశం-పాకిస్తాన్ ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆకస్మిక విపత్తులపై నంద్యాల పట్టణంలో మాక్ డ్రిల్ నిర్వహించేందుకు సంబంధిత అధికారులు సమాయత్తం కావాలని సూచించారు. మాక్ డ్రిల్స్ నిర్వహణకు కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని డిఆర్ఓ రామునాయక్ ను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా వైద్య శాఖ వారిని 108 వాహనాలు, స్ట్రెచర్స్ అత్యవసర మెడికల్ అధికారులను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. మాక్ డ్రిల్స్ విపత్తు నిర్వహణ ప్రమాదం సంభవించినప్పుడు ఏ రీతిలో అనుసరిస్తామో అదే రీతిలో నిర్వహించాలని అగ్నిమాపక సిబ్బంది ఆదేశించారు. విపత్తు ఎదుర్కొనే సమయంలో ప్రజలంతా ఒకే చోట గుమ్మికూడకుండా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్, జిల్లా ఎస్పీ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాలు పాఠశాలలు, కార్యాలయాలు, ఆసుపత్రులు, ప్రజా స్థలాల్లో నిర్వహించడం తద్వారా అందరూ విపత్తు సమయంలో సరైన చర్యలు తీసుకోగలరన్నారు.

రామ్ నాథ్ థియేటర్ సర్కిల్ లో మాక్ డ్రిల్స్ నిర్వహణ : బుధవారం నంద్యాల పట్టణంలోని రామ్ నాథ్ సెంటర్ లో అనుకోని విపత్తులు సంభవించినప్పుడు ఎదుర్కొనేందుకు మరియు ప్రజల్లో అవగాహన తీసుకొచ్చేందుకు సంబంధిత శాఖలు మాక్ డ్రిల్స్ నిర్వహణ కార్యక్రమం సంబంధిత అధికారులు కన్నులకు కట్టినట్లుగా చూపించారు. మాక్ డ్రిల్ ద్వారా అత్యవసర పరిస్థితులను అనుకరించే సాంకేతిక శిక్షణా కార్యక్రమని ఈ తరహా మాక్ డ్రిల్స్ విపత్తులు లేదా అత్యవసర సంఘటనల సమయంలో సన్నద్ధతను పెంచడానికి ఉపకరిస్తుందన్నారు. భూకంపాలు, అగ్ని ప్రమాదాలు, వరదలు, ఉగ్రవాద దాడులు వంటి సంఘటనలను అనుకరిస్తూ, ప్రజలు, సంస్థలు, అధికారులు ఎలా స్పందించాలో అవగాహన కల్పించడం ప్రధాన లక్ష్యమన్నారు. మాక్ డ్రిల్ నిర్వహణ వల్ల ప్రజల భద్రత, సన్నద్ధతను గణనీయంగా మెరుగు పడుతుందన్నారు. విపత్తు సమయంలో తీసుకోవాల్సిన చర్యల గురించి అవగాహన కల్పించి తద్వారా ప్రజలు గందరగోళానికి గురి కాకుండా త్వరగా స్పందించగలరన్నారు. మాక్ డ్రిల్ సమయంలో సురక్షిత ప్రాంతాలకు చేరడం, తలను కాపాడుకోవడం వంటి టెక్నిక్‌లను నేర్చుకోవచ్చన్నారు. ఈ డ్రిల్స్ ద్వారా అత్యవసర సేవలైన అగ్నిమాపక దళం, పోలీసులు, వైద్య బృందాల సమన్వయాన్ని మెరుగుపరుస్తాయి, ఇది వాస్తవ సంఘటనల్లో సమర్థవంతమైన రక్షణ చర్యలకు దోహదపడుతుందన్నారు. మాక్ డ్రిల్స్ ద్వారా భవిష్యత్తులో జరిగే నష్టాన్ని అరికట్టవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో నంద్యాల ఏఎస్పీ మంద జవాలి అల్ఫోన్స్, డిఆర్ఓ రాము నాయక్, నంద్యాల ఆర్డీఓ విశ్వనాథ్, పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్లు, పట్టణ తాసిల్దార్లు, సాయుధ బలగాలు తదితరులు పాల్గొన్నారు.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# కొండా రెడ్డి బురుజు దగ్గర మాక్ డ్రిల్ నిర్వహణ



మన గళం,కర్నూలు పాతబస్తీ : కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా యంత్రాంగం సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్ నిర్వహణ కర్నూలు కొండారెడ్డి బురుజు దగ్గర చేపట్టారు. బుధవారం సాయంకాలం జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా సూచనల మేరకు 4 గంటలకు కర్నూలు కొండారెడ్డి బురుజు దగ్గర అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్ ను అధికారులు నిర్వహించారు. మినిస్ట్రీ ఆఫ్ హోమ్ అఫైర్స్ ద్వారా జారీ చేసిన ఎస్ ఓ పీ (స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్) ప్రకారం మాక్ డ్రిల్ నిర్వహించారు. మాక్ డ్రిల్ చేసే ముందు ప్రజలు భయాందోళనలకు గురి కాకుండా ముందుగా వారికి సమాచారం అందించారు.ముందుగా కొండారెడ్డి బురుజు పరిసరాలు అనౌన్స్మెంట్ ద్వారా ప్రజలకు వివరించి సైరన్ మోగిన వెంటనే ప్రజలు సురక్షిత ప్రదేశంలోకి వెళ్లే విధంగా సూచనలు ఇచ్చి చైతన్య పరిచారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు మాట్లాడుతూ ప్రక్క దేశంతో ఉన్న ఉద్రిక్తల నేపథ్యంలో అత్యవసర పరిస్థితి ఏర్పడే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండి తమ ప్రాణాలను కాపాడుకునే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా , ప్రభుత్వం ఆదేశాలు పాటించవలసిందిగా సూచించారు .ఈ పరిస్థితులలో చేపట్టవలసిన చర్యలను డిజాస్టర్ మేనేజ్మెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ అనుపమ ,అర్బన్ తహసిల్దార్ వెంకటలక్ష్మి పాల్గొని పలు సూచనలు చేశారు. కర్నూలు పట్టణ 1%౩%2 సిఐ లు రామయ్య నాయుడు , రాజారావు , ట్రాఫిక్ సిఐ మన్సరుద్దీన్ లు ప్రజలను అప్రమత్తం చేసి సురక్షిత ప్రాంతాలకు తరలించారు మరియు బందోబస్తు చర్యలు చేపట్టారు. ఈ మాక్ డ్రిల్ నందు కర్నూలు మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు , ఇంచార్జ్ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ బాలరాజు (నంద్యాల ), డి పి ఎం అనుపమ, ఏపీ ఎస్ డి ఆర్ ఫ్ డీఎస్పీ సుధాకర్ రెడ్డి వారి సిబ్బంది, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నారాయణరెడ్డి, కర్నూలు అర్బన్ తాసిల్దార్ వెంకటలక్ష్మి , కర్నూలు పట్టణ 1%౩%2 సిఐ లు రామానాయుడు , రాజారావు , ట్రాఫిక్ సిఐ మన్సరుద్దీన్, ఎన్సిసి క్యాడేట్లు, ఆరోగ్యశాఖ సిబ్బంది , సచివాలయల సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ సాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం





మనగళం శ్రీశైలం : లోక కల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (07.05.2025) ఉదయం సాక్షిగణపతిస్వామి వారికి విశేష అభిషేకాన్ని నిర్వహించింది. కాగా ప్రతి బుధవారం, సంకటహరచవితిరోజులు మరియు పౌర్ణమిరోజులలో శ్రీసాక్షిగణపతి వారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానం సేవగా (సర్కారి సేవగా) నిర్వహించబడుతున్నాయి. ఈ ఉదయం సాక్షిగణపతిస్వామివారికి పంచామృతాలతోనూ, పలుఫలోదకాలతోనూ, హరిద్రోదకం, గంధోదకం, పుష్పోదకం, కలశోదకం, శుద్ధజలంతో అభిషేకం నిర్వహించబడింది. తరువాత స్వామివారికి విశేషపుష్పార్చన, నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి. వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఈ గణపతి అభిషేకం వలన అనుకున్న పనులలో ఆటంకాలు తొలగి విజయం లభిస్తుందని చెప్పబడుతోంది. అలాగే కోరిన కోరికలు నెరవేరుతాయని, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలుగుతాయని, ముఖ్యంగా విద్యార్థులలో ఆలోచనా శక్తి పెరిగి విద్య బాగా వస్తుందని చెప్పబడుతోంది. కాగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది. భక్తులు శ్రీశైల మహాక్షేత్రాన్ని సందర్శించినట్లుగా కైలాసంలో పరమేశ్వరుని వద్ద ఈ స్వామి సాక్ష్యం చెబుతాడని ప్రసిద్ధి. అందుకే ఈ స్వామి సాక్షిగణపతిగా పేరొందాడు. చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం, మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తున్నట్లుగా దర్శనమిస్తాడు.

# ఈనెల 20 తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి....సీఐటీయూ



మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు నియోజకవర్గంలోని గూడూరు పట్టణంలో సిఐటియు ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, మెప్మా ఆర్పీల మూడు సంవత్సరాల కాలపర్మితి సర్క్యులర్ ను రద్దు చేయాలని ఇతర సమస్యల పరిష్కారం కొరకు ఈనెల 20వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు డివిజన్ కార్యదర్శి జే,మోహన్, ఆర్పి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షురాలు ప్రభావతి లు అన్నారు గూడూరులో సిఐటియు ఆధ్వర్యంలో మెప్మ ఆర్పీలు మెప్మా %జవీవీ% ప్రమీల గారికి సమ్మె నోటీసును ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు డివిజన్ కార్యదర్శి జే, మోహన్, ఆర్పి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షురాలు ప్రభావతి లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను సమూలంగా మార్చివేసి కార్మికులకున్న సమ్మె హక్కును , ట్రేడ్ యూనియన్ హక్కులను. సమూలంగా మార్చివేసి, బానిసలుగా మార్చి వేయాలని చూస్తున్నదని, కార్మికులు తమ ప్రాణ త్యాగాలతో సాధించుకున్నటువంటి. 44 కార్మిక చట్టాలను రద్దుచేసి 4 లేబర్ కోడ్ లుగా మార్చడం కార్మిక వ్యతిరేక చర్య అని. అంబానీ ఆదానిలకు ఊడిగం చేస్తున్న, నరేంద్ర మోడీ ప్రభుత్వం, కేవలం అంబానీ అదాని లాంటి బడా పెట్టుబడుదారుల వారిలాభాల కోసమే కార్మికులను బలి పశువులు,గా మారుస్తున్నదని అన్నారు అదేవిధంగా ఆర్పీలకు ఉన్న మూడు సంవత్సరాల కాలపరమితి సర్క్యులర్ ను రద్దు చేయాలని అనేక సంవత్సరాలుగా పోరాడుతున్న ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని, రేపు తోడు పని భారం పెంచి ఆర్పీలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నదని, ఆర్పీలకు ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనం 26,000 ఇవ్వాలని, ప్రమోషన్స్ సౌకర్యం కల్పించాలని, ఆడపిల్ల ఆర్పి ల సమస్యలు పరిష్కారం కొరకు, అదేవిధంగా



కార్మిక హక్కుల పరిరక్షణ కోసం లేబర్ కోడ్ ల రద్దు కోసం మే 20వ తేదీన జరుగుతున్న. దేశవ్యాప్త, సార్వత్రిక సమ్మెలో ఆర్పి లందరూ స%శీ%పూర్ణంగా పాల్గొని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకి బుద్ధి చెప్పాలని వారు పిలుపునిచ్చారు,. ఈ కార్యక్రమంలో మెప్మా ఆర్పి ఉద్యోగుల సంఘం నాయకురాలు యశోద, భారతి, పార్వతి, గూగుల్ ప్రభావతి, అనసూయ, శాంతి, పద్మావతి, తదితర ఆర్పి లు పాల్గొన్నారు.

# ఆలయప్రాంగణములోని వీరభద్రస్వామికి విశేష పూజలు



మనగళం శ్రీశైలం : లోకకల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (07.05.2025) సాయంకాలం ఆలయ ప్రాంగణం లోని వీరభద్రస్వామివారికి (జ్వాలావీరభద్రస్వామివారికి) విశేషపూజలను నిర్వహిస్తోంది. ఆలయప్రాంగణంలో మల్లికార్జునస్వామివారి ఆలయానికి ఉత్తరభాగంలో మల్లికాగుండానికి ప్రక్కనే ఉన్న వీరభద్రస్వామి జ్వాలామకుటంతో పదిచేతులతో విశిష్టరూపంలో దర్శనమిస్తాడు. శిల్పశాస్త్ర పరిభాషలో ఈ స్వామికి అఘోరవీరభద్రమూర్తి అని పేరు కూడా ఉంది. స్వామివారికి ప్రక్కనే దక్షప్రజాపతి కనిపిస్తాడు. ఈ స్వామిని పరివార ఆలయాలలో భాగంగా ప్రతినిత్యం పూజించడం జరుగుతోంది. కాగా ప్రతి బుధవారం ప్రదోషకాలంలో విశేష అభిషేకం కార్యక్రమం దేవస్థానం నిర్వహిస్తోంది. ఈ పూజవలన లోకశాంతి, దుర్భిక్షనివారణ, భక్తుల అనుకున్న కోరికలు నెరవేరుతాయి. ముఖ్యంగా క్షేత్ర అభివృద్ధి జరుగుతుంది. కాగా ఈ పూజలలో ముందుగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజను నిర్వహించబడుతుంది. తరువాత వీరభద్రస్వామికి పంచామృతాలతోనూ, పలురకాల ఫలోదకాలతోనూ, గంధోదకం, భస్మోదకం, పుష్పోదకం, బిల్వోదకం, హరిద్రోదకంతోనూ మరియు మల్లికా గుండంలోని శుద్ధజలంతో విశేష అభిషేకం నిర్వహించడం జరుగుతుంది. ఈ అభిషేకాల తరువాత విశేషంగా స్వామివారికి పుష్పార్చనను జరిపించబడుతుంది.

# శ్రీ భ్రమరాంబ మల్లికార్జునస్వామి అన్నప్రసాదానికి భారీ వివరాలు

మనగళం శ్రీశైలం : ఈ రోజు (07.05.2025) దేవస్థానం నిర్వహిస్తున్న ప్రాణదాన ట్రస్టుకు శ్రీ వంకదారి రామకృష్ణయ్య, గుంతకల్లు వారు రూ. 5,00,000/-లను చెల్లించారు. ఈ మేరకు వారి కుమారుడు వంకదారి సురేంద్ర ప్రసాద్ మరియు కోడలు రాధాప్రసాద్, గుంతకల్లు వారు సంబంధిత డి.డి.ని సహాయ కార్యనిర్వహణాధికారి జి. స్వాములు మరియు పర్యవేక్షకులు టి. హిమబిందు, జి.రవిలకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా దాతలకు తగు రశీదు, ప్రసాదం, శేషవస్త్రం అందజేయబడ్డాయి



# సాంస్కృతిక కార్యక్రమాలు



మనగళం శ్రీశైలం : దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈరోజు (07.05.2025) విభూది లోవరాజు మరియు వారి బృందం, రాజమండ్రి వారిచే దక్షయజ్ఞం అనే అంశంపై బుర్రకథ కార్యక్రమం ఏర్పాటు చేయబడింది ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమానికి సహాయకులుగా శ్రీ విభూతి శ్రీనివాసరాజు, వి.శాంతరామ్ సహకారాన్ని అందించనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీ స్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా నిర్వహించబడుతున్నాయి. నిత్యకళారాధన కార్యక్రమాలు

# సాంస్కృతిక కార్యక్రమాలు



మనగళం శ్రీశైలం : దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈ రోజు (06.05.2025) కళారాధన మ్యూజిక్ అండ్ డాన్సు అకాడమీ, విశాఖపట్నం వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్య కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో వినాయక ప్రార్ధన, శ్రీవిఘ్నరాజంభజే, శివపాదమంజీరనాదం, శివ తాండవం, శంభో శివ శంభో, పార్వతీకల్యాణం తదితర గీతాలకు సువర్చల, లక్ష్మీతన్మయి, దీక్షిత, %ూ%క్షిత, స్నేహలత, అక్షయ తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ నిర్వహించబడుతున్నాయి. పరిరక్షణలో భాగంగా నిత్యకళారాధన కార్యక్రమాలు

# కోడుమూరు ప్యాలకుర్తి మధ్యలో కారు బైక్ ఢీ ఒక వ్యక్తి దుర్మరణం

మన గళం కోడుమూరు: కోడుమూరు ప్యాలకుర్తి మధ్యలో కారు బైక్ ఢీ వ్యక్తి మృతి మరొకరికి తీవ్ర గాయాలు ఈ సంఘటన ప్యాలకుర్తి గ్రామ సమీపంలో సాయిబాబా ఆలయం దగ్గర బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందాడు మరొక వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి స్థానికులు తెలిపిన సమాచారం ప్రకారం కర్నూలు వైపు వెళ్తున్న కారు బైక్ ఢీకొనడంతో బైక్ పై ప్రయాణిస్తున్న వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు మరొక వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి స్థానికులు గాయలైన వ్యక్తిని 108 వాహనంలో ఆస్పత్రికి తరలించారు



# కోల్ కతాకు సవాల్



మనగళం ప్లేఆఫ్ అవకాశాలను సజీవంగా ఉంచుకోవాలంటే చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగే మ్యాచ్‌లో తప్పక గెలవాల్సిన పరిస్థితి డిఫెండింగ్ ఛాంపియన్ కోల్‌కతా నైట్‌రైడర్స్‌కు నెలకొంది. ఈడెన్ గార్డెన్స్ వేదికగా ఈ మ్యాచ్ జరుగనుంది. ఇందులో గెలిస్తేనే కోల్‌కతా నాకౌట్ అవకాశాలు మెరుగు పడుతాయి. చెన్నై ఇప్పటికే ప్లేఆఫ్ రేసుకు దూరమైంది. ఈ మ్యాచ్‌లో గెలిచినా ఓడినా జట్టుకు పెద్దగా ప్రయోజం ఉండదు. కానీ నైట్‌రైడర్స్‌కు మాత్రం ఈ పోరు చావోరేవో లాంటిదని చెప్పక తప్పదు. ఇప్పటి వరకు 11 మ్యాచ్‌లు ఆడిన కోల్‌కతా ఐదు మ్యాచుల్లో మాత్రమే విజయం సాధించింది. ఒక మ్యాచ్ వర్షం వల్ల రద్దయ్యింది. ప్రస్తుతం కోల్‌కతా 11 పాయింట్లతో ఆరో స్థానంలో కొనసాగుతోంది. ఈ మ్యాచ్‌లో గెలిస్తేనే కోల్‌కతా ముందుకు వెళ్లే అవకాశాలు మెరుగు పడుతాయి.బ్యాటిం గ్, బౌలింగ్ విభాగాల్లో జట్టు సమతూకంగానే ఉంది. అయినా ఆశించిన స్థాయిలో ఫలితాలు సాధించలేక పోతోంది. కీలక ఆటగాళ్ల వైఫల్యం జట్టుకు ప్రధాన సమస్యగా మారింది. వెంకటేశ్ అయ్యర్, సునీల్ నరైన్, కెప్టెన్ అజింక్య రహానె, రింకూ సింగ్, మోయిన్ అలీ, రఘువంశీ, రసెల్ వంటి స్టార్ ఆటగాళ్లు జట్టులో ఉన్నా ఫలితం లేకుండా పోతోంది. నరైన్ ఒక మ్యాచ్‌లో రాణిస్తే మరో పోటీలో తేలిపోతున్నాడు. వెంకటేశ్ అయ్యర్ తన స్థాయికి తగ్గ బ్యాటింగ్‌ను కనబరచలేక పోతున్నాడు. రహానె కూడా అంతంత మాత్రంగానే రాణిస్తున్నాడు. రింకూ సింగ్‌ది కూడా ఇలాంటి పరిస్థితే. రసెల్ కూడా నిరాశ పరుస్తున్నాడు. ఒక్క రఘువంశీ మాత్రమే కాస్త మెరుగ్గా ఆడుతున్నాడు. ఇక చెన్నై కూడా అంతంత మాత్రంగానే రాణించింది. వరుస ఓటములతో పాయింట్ల పట్టికలో అట్టడుగు స్థానంలో నిలిచింది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి చెన్నై పేలవమైన ఆటతో నిరాశ పరిచింది. 11 మ్యాచుల్లో కేవలం రెండింటిలో మాత్రమే విజయం సాధించింది. 9 మ్యాచుల్లో ఓడింది. దీంతో నాకౌట్ రేసు నుంచి నిష్క్రమించక తప్పలేదు.

# క్యాచ్‌లు చేజార్చుకున్న గుజరాత్..



మనగళం : వాంఖడే స్టేడియం వేదికగా.. ముంబై ఇండియన్స్ జట్టుతో జరుగుతున్న మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ ఫీల్డింగ్‌లో అశ్రద్ధ కొట్టొచ్చినట్టుగా కనిపించింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న గుజరాత్ టైటాన్స్‌కి శుభారంభం లభించింది. తొలి ఓవర్‌లోనే రికెల్‌టన్ ఔట్ కాగా విల్‌జాక్స్ క్రీజ్‌లోకి వచ్చాడు. వచ్చిన రెండో బంతికే అతను క్యాచ్ ఇవ్వగా.. సాయి సుదర్శన్ దాన్ని డ్రాప్ చేశాడు. ఆ తర్వాత నాలుగో ఓవర్‌లోనే రోహిత్ శర్మ ఔట్ అయ్యాడు. అయితే క్రీజ్‌లోకి వచ్చిన సూర్యకుమార్ యాదవ్ పది పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద ప్రశిద్ధ్ బౌలింగ్‌లో క్యాచ్ ఇచ్చాడు. ఈ క్యాచ్‌ని సాయి కిశోర్ వదిలేశాడు. మరోసారి ఆరో ఓవర్‌లో అర్షద్ బౌలింగ్‌లో విల్‌జాక్స్ క్యాచ్ ఇవ్వగా.. సిరాజ్ ఆ బంతిని చేజార్చుకున్నాడు. ఫలితంగా 29 బంతుల్లోనే అర్ధశతకం పూర్తి చేశాడు. ఆ తర్వాత రషీద్ ఖాన్ వేసిన 12వ ఓవర్ నాలుగో బంతికి జాక్స్(53) సాయి సుదర్శన్‌కి క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. దీంతో ప్రస్తుతం 13 ఓవర్లు ముగిసేసరికి ముంబై 5 వికెట్ల నష్టానికి 111 పరుగులు చేసింది. క్రీజ్‌లో తిలక్ వర్మ(6), నమన్ ధీర్(1) ఉన్నారు.

# కెప్టెన్సీ వదిలేయడానికి కారణం అదే:

మనగళం : 2021 ప్రపంచకప్ తర్వాత టీం ఇండియా కెప్టెన్సీ బాధ్యతల నుంచి విరాట్ కోహ్లీ తప్పుకున్నాడు. ఆ తర్వాత దక్షిణాఫ్రికా జట్టుతో ఓటమి తర్వాత అతను టెస్ట్ కెప్టెన్సీ నుంచి కూడా వైదొలిగాడు. అనంతరం జరిగిన ఐపీఎల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు కెప్టెన్సీ నుంచి కూడా అతను తప్పుకున్నాడు. అయితే విరాట్ ఇలా చేయడం అప్పట్లో సంచలనంగా మారింది. అసలు అతను ఎందుకు అలా చేశాడా? అని అంతా అనుకున్నారు. తాజాగా విరాట్ కోహ్లీ ఈ విషయంపై క్లారిటీ ఇచ్చాడు. 'ఆర్సిబి బోల్డ్ డైరీస్' పాడ్‌కాస్ట్‌లో అతను ఈ విషయం గురించి మాట్లాడాడు. తాను ఒక దశలో తీవ్ర ఒత్తిడి గురయ్యానని విరాట్ వెల్లడించాడు. భారత జట్టుకు 7-8 సంవత్సరాలు, ఆర్‌సిబికి 9 సంవత్సరాలు కెప్టెన్‌గా ఉన్న సమయంలో తను ఆడిన ప్రతీ మ్యాచ్‌లో తన బ్యాటింగ్‌పై అంచనాలు ఉండేవి అని పేర్కొన్నాడు. అదే తనలో ఒత్తిడి పెంచిందని తెలిపాడు. అందుకే కెప్టెన్సీ బాధ్యతల నుంచి బయటపడ్డానని.. ఇప్పుడు ప్రశాంతంగా పరుగులు చేస్తున్నానని అతను స్పష్టం చేశాడు. ఈ సీజన్‌లోనూ అతను చక్కగా పరుగులు చేయగలుగుతున్న అని పేర్కొన్నాడు.



Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310